అంబేద్కర్ ఆయుర్వేద ఫార్మసీ (రిజిష్టర్డు)
సప్తధాతురసాయనం
రక్తవృద్ధి, బలము చేకూర్చు దివ్యమూలికా ఫలరసాయనం
కళ్లాసునకు నేడే వ్రాయండి
పరిణామశూలహర పరిణామశూలలమ దివ్యౌషధము
పెద్దాపురము - మారుపేరు, ప.గో. జిల్లా
250 సంవత్సరముల ఆయుర్వేద ఔషధములు లభించును

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52. సంచిక 270

విజయవాడ, సోమవారం 3-1-1966 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు : 10 పైసలు

కనిరెజ్ యన్.యస్.సేన్ & కంపెనీ కలకత్తా వారి తయారు చేయబడిన ప్రసిద్ధమైన
కర్పూర రసాయన
కలరా, రోళ్ళ, లంకె మరియు కడుపు నులకు ఉపయోగించి సేవించుము.
కనిరెజ్ యన్.యస్.సేన్ & కంపెనీ కలకత్తా-1.
రంగు పైపూతనాత్రములకు సోలే డిస్ట్రిబ్యూటర్స్ ఆక్మి ట్రేడర్స్ ఏజన్సీస్ పి.బి.నెం.116, విజయవాడ-1

భారత్-పాక్ సామరస్య సాధనకు ఈ ఏడాది అమెరికా నిర్మాణాత్మక కృషి

అధ్యక్షుడు జాన్సన్ ఆశాభావం: ఆసియాపట్ల కొత్త యోచనలు

వియత్నాంలో శాంతికి అమెరికా చిత్తశుద్ధిని నిరూపించుకొనలేకపోయినందుకు విచారం

అస్టిన్, జనవరి 2:

భారత, పాకిస్తాన్‌లమధ్య సామరస్యపూర్వకమైన సంబంధాలను నెలకొల్పే విషయంలో ఈ సంవత్సరం అమెరికా నిర్మాణాత్మకమైన పాత్ర వహించగలదని అధ్యక్షుడు జాన్సన్ ఆశాభావంతో ఉన్నారని ఆయనకు సన్నిహితులైన వారి ద్వారా తెలుస్తున్నది.

టెక్సాస్‌లోని తన వ్యవసాయ క్షేత్రంలో విశ్రాంతి గైకొంటూ అధికార కార్యక్రమాలను నిర్వహిస్తున్న అధ్యక్షుడు జాన్సన్ అభిప్రాయాలు, ఆయనకు సన్నిహితులైన వారు పత్రికా ప్రతినిధులకు వివరించారు.

ఇండోనేషియా పరిస్థితి అనిశ్చితంగా పున్నదని జాన్సన్ భావిస్తున్నారు. ఆసియా అభివృద్ధి బ్యాంకు స్థాపన, కృషిలో పురోగతి, థైలాండ్ డెల్టా అభివృద్ధి పథకం, జపాన్, దక్షిణ కొరియాలమధ్య దౌత్య సంబంధాల పునరుద్ధరణఆయనకు హర్షంకలిగిస్తున్నాయి.

అంతర్జాతీయ సౌహార్దత సాధనలో ఐక్యరాజ్యసమితి మొదలుగాగల సంస్థలు పటిష్టమగుటకు, అనేకాలు శీఘ్రగతి పరిణమించి, సామూహిక సంక్షుభ్రణలు చెలరేగక ముందే విభేదాలపై సమాలోచనలకు వీలు కల్పించటం జరుగగలదనీ ఆయన ఆశిస్తున్నారు.

జాతీయవాద లేక సైద్ధాంతిక ప్రేరణల వల్ల ఏ దేశం మరో దేశంపై పెత్తనం చేయాలనుకోవటం అవివేకం, అసాధ్యమనే అవగాహన ప్రపంచమంతటా పెంపొందుతున్నదని జాన్సన్ భావిస్తున్నారు.

వియత్నాం విషయంలో అమెరికా లక్ష్యశుద్ధిని గురించి హనోయికీ, పెకింగ్‌కు విన్నవించటంలో విఫలం కావటానికి తాను, తన ప్రభుత్వానిదే దోషమని ఆయన అనుకొంటున్నారు.

ప్రవోద్ధతిలో సమస్యలు క్లిష్టంగా పరిణమించాయనీ, సంప్రదింపుల విషయంలో అమెరికా, మరుపటి విధానాన్నవాస్తవిధోరణిలో వ్యక్తం చేయటానికి అసంసిద్ధతవల్ల అమెరికా శాంతి యత్నాలలో లోపం జరిగిందని, ఆయన భావిస్తున్నారు.

వియత్నాం సమస్య సమగ్ర పరిష్కారానికి అంతర్జాతీయ సంస్థలద్వారా యత్నించడానికి జాన్సన్ సుముఖంగా వున్నారు.

స్వదేశంలో అత్యంత ప్రాముఖ్యత గల వ్యవసాయ పరిష్కారంలోనూ, సమీప భవిష్యత్తులో వియత్నాం సమస్య విషయంలోకూడా తటస్థవారిగా వ్యవహరించేయాలని ఆయన భావిస్తున్నారు.

వియత్నాంలోకలిగిన దెబ్బలు 1965లో తన అత్యంత నిరుత్సాహకరమైన విషయమనీ, అమెరికాలో పౌర హక్కుల సమస్య పరిష్కారంలో కలిగిన ఫలితాలు తనకు అత్యంత సంతృప్తికర నివ్వలేదనీ ఆయన భావిస్తున్నారు.

ఇంతవరకు కార్యక్రమమేమీ నిర్ణయించకపోయినా కొత్త సంవత్సరంలో విశేష పర్యటనలు చేయాలని ఆయన కాంక్షిస్తున్నారు. బహుశా ఆయన ఫ్రాన్స్‌కు వెళ్లి డిగాల్‌ను కలుసుకోవచ్చు.

తాష్కెంట్‌కు కోసిగిన్ చేరిక

మాస్కో, జనవరి 2—సంగళవారంనాడు ప్రారంభమయ్యే భారత, పాక్ అధినాయక సమావేశంలో పాల్గొనే నిమిత్తం సోవియెట్ ప్రధాని కోసిగిన్ నేడిక్కడినుంచి తాష్కెంట్‌కు చేరారు.

భారతప్రధాని శ్రీ శాస్త్రి, పాక్ అధ్యక్షుడు శ్రీ అయూబ్‌ఖాన్ రేపు తాష్కెంట్‌కు చేరుకుంటారు.

భారత్, పాక్‌ల అభిమతాన్ని పురస్కరించుకొనే కోసిగిన్ అధినాయక సమావేశంలో పాల్గొంటున్నట్లు టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

సోవియెట్ ప్రధాని వెంట విదేశాంగ మంత్రి గ్రోమికో, లోహ పరిశ్రమల మంత్రి మార్షల్ రోడియోనొవ్‌మరియు కోస్త్రీ, నైపుణ్య వ్యవహారాల నిపుణుడు మరి ప్రధాని సేనాని వాసిలి సోకోలోవ్‌స్కీ కూడా తాష్కెంట్‌కు వస్తున్నారు.

సోమవారం శాస్త్రి ప్రయాణం

న్యూఢిల్లీ, జనవరి 2: ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, చరిత్రాత్మకమైన తాష్కెంట్ సమావేశంలో పాల్గొనడానికి గాను సోమవారం ఉదయం ఇక్కడ నుంచి బయలు దేరుతున్నారు.

అయూబ్ ఖాన్

కరాచీ, జనవరి2: తాష్కెంట్ చర్చలలో పాల్గొనడానికి ముందు, రెండురోజుల కాబూల్‌లో పండుగడానికిగాను పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఇక్కడనుంచి బయలుదేరివెళ్లారు



కాశ్మీర్ సమస్య పరిష్కారానికి అంతర్జాతీయ సరిహద్దు నిర్ణయం

అప్పుడే ప్రతిష్టంభన తొలగ గలదని పరిశీలకుల భావం

ఐక్యరాజ్యసమితి, జనవరి 2:

కాశ్మీరుకలో అంతర్జాతీయ సరిహద్దు ఏర్పాటుకు ఉభయ పక్షాలు అంగీకరించినప్పుడు మాత్రమే భారత్-పాకిస్తాన్ వివాదంలో ప్రతిష్టంభన తొలగిపోగలదని పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ దృష్టితో చర్చలు జరపడానికి భారత్ వెనుదీయబోదని, అయితే పాకిస్తాన్ నాయకులు కాశ్మీరులో అంతర్జాతీయ సరిహద్దు రూపొందించడంకంటే వేరు మార్గం లేదని గుర్తించినప్పుడు ఈ ప్రతిపాదికపై, భద్రతామండలి ద్వారా ప్రతిపాదన తీసుకురావడము కష్టం కాదని, దీని వల్ల పాకిస్తాన్ నాయకులు తమ పాత సూత్రాలను మార్చుకున్నారనే విమర్శకూడా తప్పుతుందని పరిశీలకులు పేర్కొన్నారు.

కాశ్మీరు సమస్య కనుక ఈ విధంగా పరిష్కారమైనట్లయితే, ఇతర సమస్యల విషయంలో, సర్దుబాట్లకు భారత్ సమ్మతిస్తుంది గనుక వాటి పరిష్కారం అంత కష్టం కాబోదు.

ఇదిలాఉండగాభారత్—పాక్‌వివాద పరిష్కారానికిగాను సెప్టెంబరు 20వ భద్రతామండలి చేసిన తీర్మానం ప్రతిపాదికి కాగలదనే అభిప్రాయం కూడా ఇక్కడ వృద్ధి చెందుతున్నది.

సమితి సర్వ ప్రతినిధి సభ 20వ సమావేశం చర్చల సందర్భంలోను, అయూబ్-జాన్సన్ సంయుక్త ప్రకటనలో ఈ అభిప్రాయం వ్యక్తమయింది.

యుద్ధవిరమణ సమర్థంగా అమలుజరపబడినదనీ, ఆగస్టు 5 ముందునాటి స్థావరాలకు ఉభయపక్షాలు సేనలు ఉపసంహరించబడ్డాయనీ, అనంతరం సంఘర్షణకు మూలకారణమైన వివాదానికి రాజకీయ పరిష్కారం సాధించడంలో తొట్టతొలి చర్చలు ఏమి తీసుకోవాలో పరిశీలించాలని సమితి తీర్మానం సూచించింది.

సోవియెట్ రష్యా ఏర్పాటుచేసిన తాష్కెంట్ సమావేశంకూడా ఈ తీర్మానంలోని అంశాలనే పునరుద్ఘాటిస్తుందా? అన్నది ఇప్పుడు పరిశీలకులకు పట్టిన అనుమానం. పాకిస్తాన్ దీనికోసం వత్తిడి చేయగలదని భావించబడుతున్నది. శ్రీ శాస్త్రికూడా ఈ మాటనే అనుసరించగలరని కొన్ని వర్గాలవారు భావిస్తున్నారు.

పెద్దయెత్తున చర్చలు జరపడానికి భారత్ సిద్ధమని ఇటీవల ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రకటించినప్పుడు మాత్రమే భారత్-పాకిస్తాన్ వివాదంలో ప్రతిష్టంభన తొలగిపోగలదని పరిశీలకులు భావిస్తున్నారు.

తాష్కెంట్ సమావేశం

ప్రధాని శాస్త్రితో ఎడ్వర్డ్ హీత్ మంతనాలు

న్యూఢిల్లీ, జనవరి 2: బ్రిటిష్ కామన్స్ సభలోని ప్రతిపక్ష (కన్సర్వేటివ్ పార్టీ) నాయకుడు శ్రీ ఎడ్వర్డ్ హీత్ నిన్న ఇక్కడ భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిని కలుసుకొని, తాష్కెంట్ సమావేశాన్ని గురించి, వియత్నాం పరిస్థితిని గురించి, ముఖ్యంగా అమెరికా శాంతి ప్రతిపాదనల గురించి 90 నిముషాలపేపు చర్చించారు.

శ్రీ హీత్ ఆ తర్వాత విలేఖరులతో మాట్లాడుతూ, ప్రధానితో తమ సంభాషణలు చాలా ఉపయుక్తమైన విధంగా ఉన్నాయన్నారు.

ఐరిశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, బ్రిటిష్ వైశ్యశిక్షణశాఖ శ్రీ జాన్ స్టీమన్‌కూడా ఈ చర్చలలో పాల్గొన్నారు. తాష్కెంట్ సమావేశం విజయవంతం కావాలన్న ఆకాంక్షను శ్రీ హీత్ వ్యక్తంచేసినట్లు తెలుస్తున్నది.

భారతదేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్నక్లిష్టమైన ఆహారపరిస్థితినివారించడం కోసం తమ ప్రభుత్వము తీసుకునే ఏలాంటి చర్యనైనా తమ పార్టీ బలపరుచగలదని శ్రీ హీత్ చెప్పినట్లు తెలిసింది.

శ్రీ హీత్ అంతకుముందు విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌ను, రక్షణమంత్రి శ్రీ చౌహాన్, నవాబ్‌ను కలుసుకున్నారు.

భారత్—పాకిస్తాన్, వివాదం పరిష్కారంకోసం శ్రీ హీత్ ఏలాంటి ప్రతిపాదనను చేయలేదని శ్రీ స్వరణ్‌సింగ్ విలేఖరులతో చెప్పారు.

భారత—బ్రిటన్ వాణిజ్య సంబంధాలను గురించిరాయితీలు, రాజ్యాలమధ్య వాణిజ్యం విస్తరణవగైరాలను గురించి శ్రీ హీత్, భారత వాణిజ్యశాఖమంత్రి శ్రీ మనుభాయ్ షాతో మంతనాలు జరిపారు.

పెద్దరేవుగా కాకినాడ అభివృద్ధి

జాతీయ హార్బర్ మండలిసిఫార్సు: బందరు అభివృద్ధికి చర్యలు తీసికోవాలని సూచన

"ఆంధ్రపత్రిక" (ప్రతినిధి) హైదరాబాదు, జనవరి 2:

కాకినాడను పెద్దరేవుగా అభివృద్ధి చేయాలని యిటీవల కిలకిత్తాలో జరిగిన జాతీయ హార్బర్ అభివృద్ధి మండలి సిఫార్సు చేసిందనీ, ఈ విషయాన్ని పరిశీలించేందుకు ఒక నిపుణుల సంఘాన్ని త్వరలోనే నియమించడం జరుగుతుందనీ రవాణా శాఖామంత్రి శ్రీ టి వి రాఘవులు నేడిక్కడ చెల్లడించారు

కలకత్తాలో హార్బర్ మండలి సమావేశంలో పాల్గొని శ్రీ రాఘవులు రెండురోజుల క్రితం యిక్కడికి తిరిగి వచ్చారు.

మచిలీపట్టణం లేదు లభివృద్ధికి సత్వర చర్యలు తీసుకోవాలని కూడా జాతీయ మండలి సిఫార్సు చేసిందని మంత్రి తెల్పారు. బందరు రేవులో సముద్రపోటు యిరవూడిపోకుండా ఉండేందుకు తగిన సూచనలు చేయడానికి ఏర్పాటు చేసిన నిపుణుల సంఘం తన నివేదికను త్వరలోనే అందజేయు గలదని ఆయన చెప్పారు.

—:o:—

హైదరాబాదులో చిన్న థియేటర్

ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

హైదరాబాదు, జనవరి 2: ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ ఒక చిన్న థియేటర్‌కు ప్రారంభోత్సవం జరిపారు. ఈ థియేటర్‌లో ప్రయోగాత్మక నాటకాలు, నాట్య ప్రదర్శనలు, సంగీత కచేరీలు నిర్వహిస్తారు. దీనిలో కొద్ది మంది ప్రేక్షకులు కూర్చోవచ్చు.

దీనిలో లంగ్సలం, సీట్లు ఏర్పాటు చేయడానికి రు 12,000, చిత్రాలను ప్రదర్శించేందుకు తగిన ఏర్పాట్లు చేయడానికి రు 36,000 ప్రభుత్వం మంజూరు చేసింది.

ఆఫ్ఘ్ రాజుతో అయూబ్ చర్చలు

కాబూల్, జనవరి 2: పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడు ఆఫ్ఘనిస్తాన్ రాజుజహీర్‌షాతోసంప్రదింపులుప్రారంభించారు.

ఆంధ్రలో సహకార ఎరువుల ఫ్యాక్టరీ ఏర్పడే అవకాశం

అమెరికన్ సంస్థతో కేంద్ర ప్రభుత్వ సమాలోచనలు: మంత్రి అలగేశన్ వెల్లడి

కోయంబత్తూరు, జనవరి 2: అమెరికన్ సంస్థ సహకారంతో సహకార రంగంలో ఒక రసాయనిక ఎరువుల కర్మాగారాన్ని నెలకొల్పేందుకు కేంద్రప్రభుత్వం, ఒకప్రముఖ అమెరికన్ సహకార రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలో ప్రస్తుతం సమాలోచనలు కొనసాగిస్తున్నదనీ, ఈ ఫ్యాక్టరీ సహకారోద్యమం పటిష్టంగా ఉన్న పెన్నూరు, ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలలో ఎక్కడో ఒక చోట ఏర్పాటు అగునదనీ కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం, రసాయన మంత్రి శ్రీ ఒ. వి. అలగేశన్ నేడు ఇక్కడ పత్రికా విలేఖరులకు చెప్పారు.

ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవసరమైన యంత్రాలను అమెరికన్ సంస్థ సరఫరా చేయగలదని ఆశిస్తున్నట్లు ఆయన తెల్పారు.

దేశంలో తయారు అయ్యే రసాయనిక ఎరువులలో సగం నాలుగు రక్షిత రాష్ట్రాల లోనే వినియోగంలోకి వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పాక్‌తో సంబంధాల మెరుగుకై శాస్త్రి కృషి

తాష్కెంట్ చర్చలలో నిర్యుద్ధ సంధికై పురోక యత్నం

న్యూఢిల్లీ, జనవరి 2:

భారత పాకిస్తాన్ సంబంధాలలో నూతన శకం ప్రారంభించి, యీ ఉపఖండంలో శాంతియుత వాతావరణం నెలకొల్పుతున్న నిబ్బుపలతో శ్రీ అయూబ్‌ఖానితో దర్శలకై శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి తాష్కెంట్‌కు బయలు దేరుతున్నారు.

సోవియెట్ ప్రధాని శ్రీ కోసిగిన్ సమక్షంలో సంగళవారంనాడు శ్రీ శాస్త్రి, శ్రీ అయూబ్‌ల తొలి సమావేశం జరుగుతుంది. చరిత్రలో యిటువంటి అపురూపమైన సమావేశం శ్రీ కోసిగిన్ కృషి వలనే ఏర్పాటు అవుతున్నది.

ఈ రెండు దేశాలమధ్య యుద్ధంలో ఏ సమస్యను సాధించటం దుర్లభమనే విషయాన్ని అధ్యక్షుడు అయూబ్‌కు నచ్చచెప్పటమే యీ సమావేశంలో ప్రధాని శాస్త్రి నిర్వహించవలసి వున్న ముఖ్య బాధ్యత.

ఈ దృష్టిలోనే యీ రెండు దేశాల పార్య దురాక్రమణ జరుగరాదని ఒక ఒప్పందం కుదుర్చుకొనవానికై భారతదేశం ప్రయత్నం చేస్తుంది. అయితే దీని ఫలితంమటుకు భారత్ విషయమై పాకిస్తాన్ వైఖరి పూర్తిగా మార్చుకొంటుందో లేదో ఆచెలంశంపైనే ఆధారపడి ఉన్నది.

గతంలో నిరుద్ధ సంధి చేసుకోవాలని అనేక తడవలు భారత్ పాకిస్తాన్‌కు సూచించింది. కాశ్మీరు సమస్య తమకు యిష్టమైన రీతిలో పరిష్కరింపబడితేనే తాము యిట్టి నిర్యుద్ధ సంధికి అంగీకరించగలమని పాకిస్తాన్ భారత్ ప్రతిపాదనను త్రోసిపుచ్చుతూవచ్చింది.

అయినప్పటికి భారత్‌తో యుద్ధం తగదనే విషయం శ్రీ అయూబ్‌కు నచ్చచెప్పటానికి తాష్కెంటు సమావేశంలో ప్రధాని శ్రీ శాస్త్రి కృషి చేస్తారు.

మనస్సులో ఏ విధమైన కోపతాపాలు లేకుండా తాము తాష్కెంట్ సమావేశానికి పోలువుతున్నామని శ్రీ అయూబ్ రష్యా ప్రధానికి చెప్పినట్లు తెలుస్తున్నది. కాని నిరంతరంగా పాకిస్తాన్ కొనసాగిస్తున్న భారత వ్యతిరేక ప్రచారం మటుకు శ్రీ అయూబ్ మాటలు బూటకమేమోనని అనుమానం కలిగిస్తున్నది.

అమెరికతో దీర్ఘకాల పోరాటం

వియత్నాం ప్రజలకు హనోయ్ విజ్ఞప్తి

హాంగ్‌కాంగ్, జనవరి 2: అమెరికా చేస్తున్న శాంతి ప్రతిపాదనలు మోసంతో కూడినవని ఉత్తర వియత్నాం కమ్యూనిస్టుపార్టీ అధికార పత్రిక హనోయ్‌లో నిరసించింది. వియత్నాం ప్రజలు విజయం లభించేంతవరకు దీర్ఘకాలం పోరాటం జరపాలని పత్రిక పేర్కొన్నది.

"అమెరికన్లు అదనంగా ఎన్ని సైనిక బలగాలను తెచ్చుకున్నప్పటికీ, వారిని దెబ్బతీయడానికి కావలసినవి అన్ని వనరులూ వియత్నాంకు ప్రజలకు కలవని పత్రిక తెలిపింది.

దక్షిణాదిలోగల అన్ని యుద్ధరంగాలలోను విస్తృత పాయుధ దళాలదే సైనికంగా ఉన్నది. వ్యూహాంతర్యాత్రతువులువూటలో చిక్కుకున్న పెద్ద పులిలా ఉన్నారు ఏ విధంగాను వారు బయటపడలేరు. అమెరికా యుద్ధోన్మాదులు ఒకవైపు యుద్ధాన్ని ప్రజ్వలింపచేయడానికి ప్రయత్నిస్తూనే, మరోకవైపు కపట శాంతితో శాంతి సంభాషణలకు విఘ్నస్థితి చేస్తున్నారు." అనికూడా పత్రిక వ్రాసింది.

—:o:—

రాష్ట్రపతితో హారిమన్ చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 2: వియత్నాంలో శాంతి సాధనకై అమెరికా యత్నాలను భారత ప్రభుత్వ నాయకులకు వివరించే నిమిత్తం అధ్యక్షుడు జాన్సన్ ప్రత్యేక దూత అయిన అవరెల్ హారిమన్ నేడిక్కడికి వచ్చారు.

వియత్నాంపై అంతర్జాతీయ పర్యవేక్షక సంఘానికి భారత్ అధ్యక్ష స్థానంలో ఉన్నందున ప్రధాని శ్రీ శాస్త్రితో చర్చలు జరపటమే తాపిక్కడకు రావటంలో ప్రధానోద్దేశమని విమానాశ్రయం వద్ద హారిమన్ పత్రికా ప్రతినిధులతో అన్నారు.

న్యూఢిల్లీలోని అమెరికన్ రాయబారి చెస్టర్ బౌల్స్, భారతదేశపు అదనపు విదేశాంగ కార్యదర్శి శ్రీ జె. యన్. దీక్షిత్ విమానాశ్రయంలో హారిమన్‌కు స్వాగతం చెప్పారు.

నేటి మధ్యాహ్నం శ్రీ హారిమన్ రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్‌ను కలుసుకుని ఆరగంటపేపు సంభాషించారు.

—:o:—

పునాచా ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, జనవరి 2: కేంద్ర ఆర్థిక శాఖలో సహాయ మంత్రిగా శ్రీ సి. ఎం. పునాచా నేడు రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ ప్రమాణం స్వీకరించి జేశారు.

రాష్ట్రపతి భవన్‌లో జరిగిన యీ పుట్టవానికి ప్రధాని, దేశీయవ్యవహారాలమంత్రి, న్యాయశాఖ మంత్రి, ఉక్కు గనుల శాఖామంత్రి, ఆర్థికమంత్రి హాజరయ్యారు.

ముడిసరుకులకు విదేశీద్రవ్యం

కేటాయింపులో ఆలస్యం: అణుపరిశ్రమల ఆదురా

("ఆంధ్రపత్రిక" (ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 2: ముడి సరుకుల దిగుమతికై ప్రస్తుత లైసెన్సింగ్ కాలానికిగాను పరిశ్రమల డైరెక్టరేట్ అవసరాల తృప్తికరణ పత్రాలు జారీచేయబడుతున్న తరుణంలో అణు పరిశ్రమలు పడేపడే తమ సంగతి విచారిస్తున్నాయి.

ముడి సరుకులు (ఇనుము, ఉక్కు మిగతా) దిగుమతి చేసుకునేందుకు రాష్ట్రానికి ఎంత విదేశీద్రవ్యం కేటాయిస్తున్నదీ కేంద్ర ప్రభుత్వం ఇంకా సూచించలేదు. అందువల్ల దిగుమతులను సంబంధించి అణు పరిశ్రమలుమంచి వచ్చిన దరఖాస్తులు అట్లాగే నిల్చిపోయాయి. విదేశీద్రవ్యం పరిమితి తెలియగానే వెంటనే రాష్ట్ర డైరెక్టరేట్ ఈ దరఖాస్తులను పరిశీలించి అవసరాల తృప్తికరణ పత్రాలు జారీచేస్తుంది. ఈ పరిస్థితులంతో, ముడి సరుకులపేం దిగుమతులపై ఆధారపడే అణు పరిశ్రమలు ఆ సరుకులను బయటనుంగా క్రమేణా దేశీయ సరుకులను వినియోగించుకోవలసి ఉంటుంది.

—ప్రస్తుత లైసెన్సింగ్ కాలానికిగాను ఇనుము ఉక్కు దిగుమతికై రు. 9½ లక్షలు కేటాయించారు.

హైదరాబాదులో కాకినాడ అభివృద్ధి

సమీక్షలు: మంత్రి అలగేశన్ వెల్లడి

కోయంబత్తూరు, జనవరి 2: అమెరికన్ సంస్థ సహకారంతో సహకార రంగంలో ఒక రసాయనిక ఎరువుల కర్మాగారాన్ని నెలకొల్పేందుకు కేంద్రప్రభుత్వం, ఒకప్రముఖ అమెరికన్ సహకార రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలో ప్రస్తుతం సమాలోచనలు కొనసాగిస్తున్నదనీ, ఈ ఫ్యాక్టరీ సహకారోద్యమం పటిష్టంగా ఉన్న పెన్నూరు, ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలలో ఎక్కడో ఒక చోట ఏర్పాటు అగునదనీ కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం, రసాయన మంత్రి శ్రీ ఒ. వి. అలగేశన్ నేడు ఇక్కడ పత్రికా విలేఖరులకు చెప్పారు.

ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవసరమైన యంత్రాలను అమెరికన్ సంస్థ సరఫరా చేయగలదని ఆశిస్తున్నట్లు ఆయన తెల్పారు.

దేశంలో తయారు అయ్యే రసాయనిక ఎరువులలో సగం నాలుగు రక్షిత రాష్ట్రాల లోనే వినియోగంలోకి వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మద్రాసు-బందరుమధ్య తీరానికి తుపాను

మద్రాసు, జనవరి 2:

బంగాళాఖాతం నైఋతి ప్రాంతంలో ఏర్పడిన వాయుగుండం వాయవ్యదిశవైపుగా వెళ్ళి మద్రాసు-బందరుమధ్య తీర ప్రాంతానికి తాకిడితగిలే అవకాశం కలదని ఇక్కడి వాతావరణ కార్యాలయంవారు జారీచేసిన ఒక పత్రికలో పేర్కొనబడింది.

దీని ప్రభావంగా మద్రాసు నగరంలోను, నెల్లూరు, గుంటూరు మొదలైన జిల్లాలలోను భారీ వర్షాలు పడవచ్చు. పెను గాలి వీస్తుంది. తూర్పు తీరంలోని కాకినాడ—కడలూరు మధ్య సముద్రంలో కూడా ఇదే వాతావరణం వుండే అవకాశం వుంది.

బంగాళాఖాతం నైఋతి దిక్కున ఏర్పడిన ఈ తుఫాను నేడు 1—30 గంటలకు మద్రాసుకు ఆగ్నేయంగా కేంద్రీకృతమైనది.

మద్రాసు, బందరు రేవులలో ప్రమాదాన్ని సూచించే సిగ్నల్సు నెలకొల్పారు.

కృష్ణా, గోదావరి డెల్టా కోస్తాలో ఉప్పెన సూచనలు కన్పిస్తున్నాయి. గంటకు 100 కిలోమీటర్ల వేగంతో గాలి వీయవచ్చు.

రాత్రి 9.30 గం.లకు మద్రాసు నగరంలో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలి వీస్తున్నది. ఈ గాలితోపాటు జల్లులు కూడా పడుతున్నవి. ఆకాశం మేఘావృతమై ఉంది. బంగాళాఖాతంలో కేంద్రకృతమై ఉన్న వాయుగుండం ఈ రాత్రి మద్రాసు—కడలూరు మధ్య కోస్తా దాటవచ్చు.

ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, గుంటూరు జిల్లాలలో వచ్చే 36 గంటలలో భారీ వర్షాలు కురియవచ్చని విస్తృత విడుదల చేసిన పత్రికలో వాతావరణ కార్యాలయం వారు పేర్కొన్నారు.

న్యూయార్క్‌లో రవాణా కార్మికుల సమ్మె

న్యూయార్క్, జనవరి 2: నేడు నగరంలోని 35 వేల మంది రవాణా కార్మికులు సమ్మె జరిపిన కారణంగా న్యూయార్క్ చరిత్రలో మొదటిసారిగాబస్సులు భూగర్భమార్గపు రైళ్లు, రాకపోకలు స్థంభించిపోయి నగరంలోని150లక్షలమంది ప్రజలు ఇబ్బందులకు గురిఅయ్యారు. వేతనాలు పెంచి, పని గంటలు తగ్గించాలని కోరుతూ రవాణాకార్మికుల సంఘం నాయకుడు ఇచ్చిన పిలుపును పురస్కరించుకుని కార్మికులు ఈ సమ్మె జరిపారు.

ఈ కోర్కెలు కనుక ఆమోదించినట్లయితే ప్రస్తుతం వున్న లోటుకు అదనంగా 68 కోట్ల డాలర్లు కొరత ఏర్పడుతుందని, ప్రస్తుతం ఉన్న 15 సెంట్ల చార్జీలను మూడింతలు చేయవలసి ఉంటుందని న్యూయార్క్ రవాణా సంస్థ తెలిపింది.

నూతన సంవత్సర సందర్భమున మా ఖాతాదారులకు శ్రేయోభిలాషులకు
హృదయపూర్వక అభినందనములు
దుర్గా డీసెల్ హౌస్ (రిజిష్టర్డు)
గోపాలరెడ్డి రోడ్ - విజయవాడ-2
డీసెల్ పంపులు, పవర్ టిల్లర్లు, అరుగుదల తక్కువగా వున్న పాత వాటిలు

టెండరు నోటీసు

పశంగల్లు లోని రీజనల్ ఇంజనీరింగు కాలేజి కాజీపేట హాస్టలును ఈ దిగువ వ్రాసిన సామానులు, ఒకటేగాని లేక పూర్తిగాని తేదీ 1—2—66 నుండి 31—7—66 వరకు సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. పదరు టెండర్లు తేదీ 17—1—66 సాయంత్రం 3 గంటలలోపు అందజేయవలయును. వివరములు హాస్టలు ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును. టెండర్లు హాజరయిన టెండర్లుదార్లు లేక వారి ప్రతినిధి సమక్షములో 17—1—66 సాయంత్రం 4 గంటలకు తెరువబడును.

1. వంటచెరకు 2. బొగ్గులు 3. పాలు 4. పెయ్యి 5. పప్పులు, మిర్చి, చింతపండు, పోపు సామానులు వగైరా 6. మాంసము 7. కోడిమాంసము 8. చేపలు 9. కోడిగుడ్లు 10. కూరగాయలు 11. దుంపకూరగాయలు, కొబ్బరికాయలు వగైరా 12. ఇంధనము కూరగాయలు 13. కాఫీ పొడి.

టెండరు ఫారములు పైన్యాళ్ళు (బదరిని పదరి యొకరు మార్చుకొనగూడదు) ఒక్కొక్కటి రు. 1—50 పైసలు చెల్లించి హాస్టలు ఆఫీసు నుండి 6—1—66 నుండి 16—1—66 (పదయం 10—30 గంటలనుండి సాయంత్రం 5 గంటలవరకు) మరియు 17—1—66 సాయంత్రం 2 గంటలోపుగా పొందవచ్చును. టెండరు ఫారములు పోస్టులో పంపించవలయు నయిన టెండరు ఫారము ఇదివరుకోలాగు అదనముగా ఒక రూపాయి పంపించవలయును.

ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్.
రీజనల్ ఇంజనీరింగ్ కాలేజి హాస్టల్
వరంగల్, పి. ఒ. కాజీపేట.

టి. టి. దేవస్థానముల ట్రాన్స్‌పోర్టు. తిరుపతి

వేలము నోటీసు

తిరుపతి, కపిలతీర్థము రోడ్డుమీదగల టి.టి.డి. వర్క్‌షాపు ఆవరణలో 23 జనవరి 1966 తేది ఉదయం 10.00 గంటలకు ఈ క్రింద వివరించిన వానిని బహిరంగవేలములో విక్రయింపబడును.

(1) A. P. C. 1354, 2203 2411 నెంబర్లుగల దేవస్థానము బస్సుల పనికిరాని పాత బాడీకూర్పులు.

(2) A. P. C. 139, 184, 178, 282, 1494, 1514, 1520, 1063 నెంబర్లుగల పూర్తిగా ఉపయోగింపబడిన పాత బస్సులు "ఉన్న చోటునే ఉన్న స్థితిలోనే".

(3) 200/205 టిర్ల కెపాసిటీగల లారీ ఇంజనులయిన్ బారెల్స్—200.

(4) 825/20, 900/20, 750/20, 700/20, 670/15, 590/15, 600/16, 520/14, 650/16, 550/16 సైజుల ఉపయోగింపబడిన పాత టైర్లు, కారు టైర్లు మరియు ట్యూబులున్ను మరియు బస్సులు, కార్లు మార్చబడినవి.

(5) ఉపయోగించిన పాతమోటార్ల విడిభాగములు (తుక్కు మాత్రమే).

(6) పార్టు, బిడ్‌పార్ట్, ఇంటర్నేషనల్ బస్సులు మరియు హార్వెస్ట్ కార్లయొక్క స్పేర్‌లు ఇంజనులకు సంబంధించిన ఉపయోగించని విడిభాగములు.

పాటలో పాల్గొనదలచినవారు రు. 200 బిడియుగా చెల్లించి పాటలో పాల్గొనవలెను. టెండరు షరతులకు మరియు నిబంధనలకు జనరల్ మేనేజర్, టి.టి.డి. ట్రాన్స్‌పోర్టు, తిరుపతివారికి స్వంతం అట్లయిన వ్రాసి పంపు దేవిన కనుక పంపి పొందవచ్చును.

(సం) కె. ఉమాపతి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఏజియువాడలో బియ్యం కరువుకు కారకులు?

ప్రభుత్వం దర్యాప్తు చేయాలని అఖిలపక్ష సమితి సదస్సు విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 2—ప్రజల నిత్య జీవితావసరాల ధరలు విపరీతంగా పెరగడం కట్టి రోజు అందరూ నష్టపడుతూ, ధరలు తగ్గించి ప్రజలు బతికేటానికి అవకాశమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవటానికి కారణీయుత పోరాట పద్ధతులద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావటానికి అందరి సహకారంతో ఆహార అధిక ధరల సమస్యను పరిష్కరించటానికి "అధిక ధరల నిరోధక అఖిల పక్ష సమితి"ని ఏర్పరచాలని ఈ దినం భక్తి రామ మోహన్ గ్రంథాలయంలో జరిగిన "అధిక ధరల నిరోధక సదస్సు" తీర్మానించింది.

ఆంధ్ర ప్రజా పార్టీ నాయకులు శ్రీ వెన్నేటి విశ్వనాథం సమావేశానికి అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ శాసన సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ పింగళి సూరి వెంకటేశ్వర్లు ఈ సదస్సును ప్రారంభించారు. ఈ సదస్సులో జనసంఘ ప్రజా సోషలిస్టు పార్టీలు పాల్గొన నిరాకరించాయి.

విజయవాడ మున్సిపాలిటీలో గత 10 రోజులుగా బియ్యం దొరకని పరిస్థితి బియ్యం కొనుగోలు చేసిన అధికారుల అక్రమ, ప్రజా బాధపట్టి నిర్లక్ష్యమే కారణమని భావిస్తూ లక్షలు, అధికారు తమకో దర్శనం చేసి వారిపై తగు చర్యలు తీసుకోవాలని మరో తీర్మానం చేశారు.

ఆహార పరిస్థితులను చర్చించి అవసరమైన చర్యలు సంప్రదింపులు చేయటానికి ప్రజా ప్రతినిధులతో ఆహార సమితిని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టరును కోరుతూ మరో తీర్మానం ఆమోదించారు.

ఈ తీర్మానాల అమలుకు అవసరమైన సలహాలు, సంప్రదింపులు, ప్రదర్శనలు ఇతర శాంతియుత ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టగల అధికారంతో 21 మంది సభ్యులతో ఒక కమిటీని రెండోల్పారు. ప్రొఫెసరు శ్రీ వి. జి. కృష్ణారావు (అధ్యక్షులు), కార్యదర్శులు గుంటూరు వెంకయ్య, పొన్నం వీరభద్రయ్య (ఉపాధ్యక్షులు), టి. వెంకటేశ్వరరావు (ప్రధాన కార్యదర్శి), డాక్టర్ ప్రకాశ చంద్రతపస్వి, పోస్టల్ గడ్డ రామలింగయ్య (మరో కార్యదర్శులు), మరో 15 మంది సభ్యులు గల ఇరవై ఆపైన పైచే ఇతరులను చేర్చుకోవటానికి అధికారంగల ఈ కమిటీ ఏర్పాటు చేయబడింది.

శ్రీ వెన్నేటి విశ్వనాథం తమ ప్రసంగంలో "ప్రజాగ్రహకులు అమలు జరుగుతూనే వున్నా ప్రజలకు అవసరమైన ఆహార ధాన్యాల ధరలు పెరుగుతూనే వున్నాయి. దీనికి అనేక కారణాలు వున్నాయి. అప్పు జాప్యానుచేయటం, దుబారాగా వ్యయం చేయటం, విదేశాల అప్పు పెరుగుతూ కావటం, 170, 200, ఒక్కొక్కప్పుడు 400 కోట్ల రూపాయల అధిక కరెన్సీ నోట్లు లోకి పంపటం మూలంగా రూపాయి విలువ పడిపోయి వస్తువుల ధర పెరగటం, ప్రభుత్వ రంగంలోని ప్రాజెక్టుల మూలంగా నష్టం రావటం. వీటన్నిటి మూలంగా నష్టపడేవారు, కష్టపడేవారు ప్రజలు. ఇందుకు దీర్ఘకాల పరిష్కార మార్గం అప్పులు, అధిక కరెన్సీ తగ్గించటం. తొందరగా సాధించగల పరిష్కారమార్గం ప్రభుత్వం డబ్బును సద్వినియోగం చేయటం, సద్వినియోగం చేసేవారిని దండించటం, అలా దండించటానికి ప్రభుత్వానికిట్టి పుచ్చుకుంటలు మైనా పుందా? ప్రధాని బహిరంగ "చేస్తూనే వున్నాం కదా" అని చెప్పటా మరొక వైపున "బ్లాక్ మార్కెటీయర్లను పట్టుకోటం అతి కష్టమైన పని" అంటున్నారు. చేసేంతో 3000 కోట్ల రూపాయలు బ్లాక్ మనీ వున్నదని తే. ఉ. వె. ఉన్నారు. మరొకవేళ కాదు 5000 లు అని ఒక మంత్రిగారు అన్నారు. అందువల్ల ఆ డబ్బు ఎవరివద్ద వుంటే ప్రభుత్వానికి తెలుసు. కాని వారు పట్టుకోరు. కారణం ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీలో, బ్యాంకు డైరెక్టర్లలో, మునిసిపల్ సంఘాలలో సీటే సభ్యులు. అందువల్ల వారు ప్రభుత్వాన్ని అడుగుతే పెట్టుగలరు తప్ప, ప్రభుత్వం వారిని అడుగుతే పెట్టలేదు. అలా పెట్టి గురుతిస్తే, వారు ఎన్నికలలో గెలవలేరు. ఎన్నికలలో కాంగ్రెసు వారికి సహాయపడేవారు వారే. ఎవరో గనులో పెయ్యి పెట్టి కొని ఆమ్మే సమయిని కత్తి చేసిందని శిక్షిస్తూ అలాంటి పన్ను ఎగవేసేవారికి మన్నుభూషణ బిరుదు యిస్తుంటే ప్రభుత్వం వారి నెలా శిక్షించగలదు? అని ప్రశ్నించారు.

శ్రీ పింగళి సూరి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ, గత పది సంవత్సరాలలో ఆహారోత్పత్తి తెలుగు అలుగుమని జనాభా కొద్దిగా మాత్రమే పెరిగిందని లెక్కలు చూపించారు. ప్రభుత్వానికి నిర్దుష్టమైన ఆహార విధానం లేదన్నారు.

ధాన్య సేకరణ విధానం లేదన్నారు. ఒక్క లారీ ఎంతమంది అధికారులను కూడుకట్టుకొని ఎంతోదూరం బియ్యాన్ని తొంగలనంగా రవాణా చేయగల్గుతోంది అన్నారు.

శ్రీయుతులు ఎస్. టి. కె (హిందీ మజ్దూర్ సంఘ నాయకులు), వెల్లంకి విశ్వేశ్వరరావు (సం. ఎస్. ఏ.) గుంటూ వెంకయ్య, సింధూరి ఏడాలి, జె. రాజశేఖరయ్య, తిరుపతి ధాన్యరావు, ట్రస్టుపాటి వెంకట సుబ్బారావు, ప్రజా పంచాయతి, తుమ్మల చౌదరి ఈ సదస్సులో ప్రసంగిస్తూ, గ్రామాల్లో ధాన్యం విపరీతంగా పుట్టాలి, బియ్యం మార్కెట్ ఏర్పడేలా చేయాలి. ప్రభుత్వం పనులకు నినాదాలకు లొంగదని ప్రతిపక్షాలన్ని పోట్టి రాజకీయాలు ఆపకుండా పెట్టి ఆహార సమస్యపై దృష్టి పెట్టి ప్రభుత్వానికి అర్థమయ్యే భాషలో ఎ ప్పుడో చెప్పాలన్నారు.

సదస్సును సమాప్తం చేస్తూ శ్రీ వెన్నేటి విశ్వనాథం ఏ కార్యక్రమాన్ని రూపొందించినా దాన్ని అహింస పద్ధతుల ద్వారా నిర్వహించండి అని ఉపదేశించారు.



తుమ్మలతో జంగిడి, బయ్యాలు జీర్ణ బంగారం కొన్నారు ఒక బ్లాక్‌మార్కెటీయర్ (శ్రీ పి. యస్. గురుదాసర్సింగ్ (మజ్దూర్ కిసాన్ పార్టీ) ప్రక్కన శ్రీ పి. వెంకటకృష్ణ నాయుడు (చిత్తూరుజిల్లా సెంట్రల్ బ్యాంకు సహకార అధ్యక్షులు) నుంచి శ్రీయుతులు ఎస్. చెంచురామయ్యలు, తోట రామస్వామి గారు.

రాష్ట్రంలో ఉర్దూకు రెండవ అధికార భాషా ప్రతిపత్తి

అన్జుమన్ తాహఫుజ్-ఎ-ఉర్దూ అభ్యర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 31 : ఆంధ్రప్రదేశ్ అన్జుమన్ తాహఫుజ్—ఎ—ఉర్దూ అధ్యక్షులు శ్రీ ఎం. బాగారెడ్డి (ఎం. ఎల్. ఎ.) నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, ఉర్దూను రాష్ట్ర రెండవ అధికార భాషగా చేయాలని గట్టిగా కోరారు.

రాష్ట్ర మొదటి అధికారభాషగా తెలుగును ప్రకటిస్తూ వచ్చే బడ్జెటు సమావేశంలో ప్రతిపాదించనున్న బిల్లులో ఉర్దూను రెండవ అధికారభాషగా పేర్కొనాలని ఆయన కోరారు.

ప్రభుత్వం యిట్టివన్నీ తీయకొన్నంపనులన రాష్ట్రంలోని తెలుగుభాష మాట్లాడేవారికి ఉర్దూభాష మాట్లాడేవారికి బహుమత్యం ఎక్కువవుతుందనీ, సమైక్యత పెంపొందుతుందనీ ఆయన పేర్కొన్నారు. ఈ పత్రికా విలేకరుల సమావేశంలో అంజుమన్ కార్యవర్గ సభ్యుడు శ్రీ క్వాజా మొయినుద్దీన్‌కూడా పాల్గొన్నారు.

తెలుగును అధికారభాషగా చేయటానికి ప్రభుత్వం తీసుకొంటున్న చర్యపై ఆయన తమ హర్షం ప్రకటిస్తూ, న్యాయాన్ని, సమానత్వాన్ని పాటించాలంటే ఉర్దూను రెండవ అధికారభాషగా పేర్కొనాలని అన్నారు.

తెలుగును అధికారభాష చేయటానికి ఒక ఇచ్చలవు తేదీని నిర్ణయించి శాశ్వతంగా అధికార భాషాశాఖ ఒకదానిని ఏర్పాటు చేయాలని అధికారభాషపై శాసనసభ నియమించిన సెలక్టు కమిటీ సభ్యులయిన యూ రుద్దరు శాసన సభ్యులూ సూచించారు.

భాషా అల్పసంఖ్యాకవర్గాల విషయంలో పాటించవలసిన విధానం గురించి వీరు ప్రస్తావించి, యీవిధానంలో పొందుపరచిన నియమాలనికి బిల్లుపరిషత్‌లు, పంచాయతి సమితులు ఇచ్చిలంగా పాటించేటట్లు చూడాలని అన్నారు.

పాఠశాలలో ఉర్దూబోధన పరిమాణం పది పాకుండా చూడాలనీ, సుశిక్షితులయిన హిందీ అధ్యాపకులను నియమించాలనీ, ఉర్దూ మాతృభాష అయినవారికి ఉర్దూను ఇచ్ఛితంగా బోధించే ఏర్పాటు చేయాలని వీరు కోరారు.

క్రీడారంగం

జనవరి 9 నుంచి వెల్‌కం క్రికెట్ పోటీలు

విజయవాడ, జనవరి 2—నవ వెల్‌కం క్రికెట్ పోటీలు ఈ నెల 9 వ తేదీనుంచి ఇన్నర్డి పోటీ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరుగనున్నాయి. మొత్తం 16 జట్లు ఈ పోటీలో పాల్గొంటున్నాయి.

నిన్నటి పోటీయే ద్రా తీశాయి. మొదటి రోజు వెల్‌కం క్రికెట్ క్లబ్ (విజయవాడ) బందరు క్రికెట్ క్లబ్ (గుడివాడ), జట్లకు పోటీ పుంటుంది. 24, 25 తేదీలలో సెమీ ఫైనల్స్, 26 వ తేదీన ఫైనల్స్ జరుగుతాయి.

ఆంధ్ర జట్టుకు 183 పరుగులు

ఎర్నాకులం, జనవరి 2: ఆంధ్ర, కేరళ జట్టుల మధ్య దక్షిణ మండలం రంజీట్రోఫీ క్రికెట్ పోటీ నిన్న ఇక్కడ పీమంలోని ఏలూరులో ప్రారంభమైంది.

ఆంధ్రజట్టు మొదట బ్యాటింగ్‌కు ప్రారంభించి 183 పరుగులు తీసింది.

ఆ తర్వాత కేరళజట్టు ఆరు వికెట్లు నష్టానికి 111 పరుగులు సాధించింది.

ఆంధ్ర జట్టులో మూర్తి 68 పరుగులు, శ్యామ్ 37 పరుగులు తీశారు.

అంతర్ విశ్వవిద్యాలయ క్రికెట్ పోటీలు

బెంగుళూరు, జనవరి 2—నిన్న ఇక్కడ ప్రారంభమైన ఏ జట్టిన మండలం అంతర్ విశ్వ విద్యాలయాల క్రికెట్ గేమ్ ఫైనల్స్ పోటీలో ఉస్మానియా జట్టు అట మొదటి సమయానికి మూడు వికెట్లు నష్టానికి 480 పరుగులు తీసింది.

మొదట గేమ్ ఫైనల్స్ ఉస్మానియా, మద్రాసు మధ్య జరుగుతోంది.

మరొక పోటీలో బెంగుళూరు జట్టు ఒక వికెట్ నష్టానికి 115 పరుగులు తీసింది. అంతకు ముందు ఆ జట్టుతో ఆడుతున్న పంజాబ్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 350 పరుగులను సాధించింది.

ఫైపెయిట్‌లో కొత్త జాతీయ రికార్డు

బాంబాయి, జనవరి2—నిన్న ఇక్కడ ప్రారంభమైన 16 వ మద్రాసు రాష్ట్రం వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో జక్షిణ రైల్వేకు చెందిన యస్. బి. గజేంద్రన్ ఫ్లైవెయిట్‌లో 272—5 కిలోల బరువును ఎత్తి కొత్త జాతీయ రికార్డును నెలకొల్పారు.

గణనీయమైన సేవ చేసిన అధికారులు

హైదరాబాద్, డిసెంబర్ 31 : గణనీయమైన మంచి పనిచేసిన ప్రభుత్వోద్యోగులకు ప్రత్యేక ప్రోత్సాహం ఇచ్చేందుకు అత్యంత ప్రయోజనకరమైన సూచనలు చేసిన ప్రభుత్వోద్యోగులకు బహుమతులు ఇచ్చేందుకు 1966 జనవరి మాసంలో ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రవేశపెట్టింది.

దీని నమస్కరించి ప్రత్యేక ప్రోత్సాహ బహుమతుల మంజూరుకై పథకం ప్రతిపాదనలను ఇందు నిమిత్తము ఏర్పాటైన బహుమతుల నిర్ణాయక సంఘం పరిశీలించింది. ఆ సంఘం సిఫార్సులను ప్రభుత్వము జాగ్రత్తగా పరిశీలించి, దిగువ పుత్తర్వులు జారీచేసింది. "ఏందాయితిల సమగ్ర చట్టం" విషయంలో గణనీయమైన మంచి పనిచేసిన పంచాయితీరాజ్య శాఖ అసిస్టెంట్ శ్రీ ఓ. ప్రభాకరశాస్త్రికి ఒక నెల జీతం బహుమతిగా ఇస్తారు.

"పురపాలక సంఘాల సమగ్ర చట్టం" విషయంలో గణనీయమైన మంచిపని చేసినందుకు ఆరోగ్యం, గృహనిర్మాణ, మునిసిపల్ పరిపాలనాశాఖ అసిస్టెంట్ శ్రీ ఎం.వి. గోపాల కృష్ణమూర్తికి ఒక నెల రోజుల జీతం బహుమతిగా ఇస్తారు.

రహదారుల శాఖకు గణనీయమైన మంచి పనిచేసినందుకు డివిజనల్ ఇంజనీర్ (జి.ఆర్.టి. ప్రసాద్‌కు మూడు అడ్వాన్స్ ఇంక్రిమెంట్లు ఇచ్చారు. పోలీసు శాఖకు గణనీయమైన సేవ చేసిన పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ అబ్దుల్ నజీకి రెండు అడ్వాన్స్ ఇంక్రిమెంట్లు మంజూరుచేశారు.

"ఆంధ్రప్రదేశ్" మాసపత్రిక అమ్మకాలు ఎక్కువచేసినందుకు దిగువన పేర్కొనబడిన అధికారులకు రు. 200 చొప్పున బహుమతులు ఇచ్చారు. హైదరాబాద్ ప్రజా సంబంధాల అధికారి శ్రీ ఇంజపోనరెడ్డి కృష్ణారెడ్డి, అసిస్టెంట్ రేడియో ఇంజనీర్ శ్రీ జి.వి. శర్మ, శ్రీ పి. రామకృష్ణారావు (జిల్లా ప్రజా సంబంధాల అధికారి, ఏలూరు) శ్రీ ఎస్. గోపాలకృష్ణమూర్తి (జిల్లా పౌర సంబంధాల అధికారి, గుంటూరు)

సైనికాధికారులకు విశిష్ట పతకాలు

న్యూఢిల్లీ, జనవరి 1 : ఇటీవల పాకిస్తాన్‌తో జరిగిన పోరాటంలో విశిష్టతను ప్రదర్శించినందుకు ఈ క్రింది సైనికాధికారులకు రాష్ట్రపతి పతకాలు బహూకరించారు.

"వీరోచిత మహావీరచక్రకు" రాష్ట్రపతి స్క్వాడ్రన్ లీడర్ జగ్‌మోహన్‌నాథ్‌కు ప్రదానం చేశారు.

మహావీరచక్ర ఈ క్రిందివారికి ప్రదానం చేశారు.

బ్రిగేడియర్ హోలాల్‌చంద్‌బట్టి, బ్రిగేడియర్ త్యాగరాజు, లెఫ్టినెంట్ కర్నల్ ఎ.ఎస్. వైద్య, లెఫ్టినెంట్ కర్నల్‌బట్టి, లెఫ్టినెంట్ కర్నల్ నందగోపాల్, స్క్వాడ్రన్ గ్రూప్ కెప్టెన్ బాయు (మరణానంతరము) లెఫ్టినెంట్ హవల్దార్ సింగ్‌రాం.

—:o:—

విజయవాడలో లారీ కారు ఢీ

ఇద్దరికి తీవ్రంగా గాయాలు

విజయవాడ, జనవరి 1 : నీతా రాయి సమీపంలో ఈ రాత్రి కలపతో వున్న లారీని వీరాంజనేయులు అనే వ్యక్తి నే ఉన్న సంగతులంటి వెనుకకు నడుపుతూ వుండగా లారీలోని టేకు మానులు వీరాంజనేయులు తోడ్డుపక్కన వెళుతున్న ఒక కారును ఢీకొన్నాయి. అందువల్ల కారులో ప్రయాణం చేస్తున్న ఇద్దరికి తీవ్రంగా గాయాలు అగాలాయి. గాయపడినవారి పేర్లు వి. సుబ్బారావు, శ్రీ పి. సుబ్రహ్మణ్యంగారి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సనిమిత్తం తరలించారు. వీరు విజయవాడ నుంచి మోటారు వెళుతున్నారు. ప్రమాదం జరిగినచోట పోలీసులు అదనపు పర్యవేక్షణ చేస్తున్నారు.

లారీలోని టేకుమానులు కారులోపల్లో నుంచి మరుసున్న అడ్డంగా పడుటకి ఇబ్బందులు. చాలు బాగా దెబ్బతిన్నది.

రాజధాని వార్తలు

జంటనగరాలలో బస్ స్టాప్‌ల పునరుద్ధరణ

బస్సు రోటర్లు ఏర్పాటు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 1 — జంటనగరాలలో బస్‌టెండ్ పునరుద్ధరణకై ఈ దినం రోడ్డుమీద్ల అయిదుగా కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు రోడ్డు రవాణా సంస్థ తెలియజేసింది. ఈ కౌంటర్లు ఏవి తేదీలో ప్రారంభించి ప్రయాణికులకు సమాచారం వివరం తెలుపుతారు.

బస్‌టెండ్ : ప్రతిదినం 1, 2 తేదీలలో ఉదయం 8—00 గంటలనుంచి 11—00 గంటలవరకు, సాయంత్రం 4—00 గంటల నుంచి 7 గంటలవరకు, శ్రీ నగర్ కాలనీ ప్రతి నెల 4 వ తేదీన—సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటలవరకు, మిలటరీ కాలనీ ప్రతి నెల 3 వ తేదీన ఉదయం 8 గంటలనుంచి 1 గంటవరకు, సాయంత్రం 4 గంటలనుంచి 7 గంటలవరకు, బోయిగూడ్లి ప్రతి నెల 1 వ తేదీన ఉదయం 8 గంటలనుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటలనుంచి 5 గంటల వరకు, ఓగంపేట ఎయిర్‌పోర్టుబస్ ప్రతి నెల 2 వ తేదీన 8 గంటలనుంచి మధ్యాహ్నం 2 గంటలవరకు, మల్లేశ్వరం కాలనీ ప్రతి నెల 3, 4 తేదీలలో ఉదయం 8 గంటలనుంచి 11 గంటలవరకు, మధ్యాహ్నం 3 గంటలనుంచి సాయంత్రం 5 గంటలవరకు, రాణిగంజి ప్రతి నెల 6 వ తేదీనుంచి 10 వ తేదీవరకు ఉదయం 8 గంటలనుంచి 11 గంటలవరకు, మధ్యాహ్నం 4 గంటలనుంచి సాయంత్రం 7 గంటలవరకు.

హైదరాబాదు సభలో జగద్గురు శృంగేరిస్వాములవారి ఉద్బోధ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 31: "ప్రపంచంలోని మతాలన్నింటిలో హిందూమతం, శంకరాద్వైతం సర్వోత్కృష్టమైనది. వేదములు చెప్పిన ధర్మాన్ని ఏవిధ ధర్మాన్ని వారు ఆచరిస్తూ ఉత్తమ పథానికి పోవడానికి కృషి చేయాలి". అని శ్రీ జగద్గురు శృంగేరీస్వాములవారు శ్రీమఠభవన విద్యార్థిస్వాములవారు నిన్న రాత్రి శంకరమఠంలో ప్రవచనంచేస్తూ చెప్పారు.

ఆయన ఇలా అన్నారు : "వేదం పరమేశ్వరుని ముఖతా వచ్చినది గనుక అది అందరికీ శిరోధార్యం. కొందరికి తపస్సుచేయడం, జ్ఞాన కర్మహార్యాలు అనుసరించడం ధర్మం. కొందరికి దేశరక్షణకు పోరాడడం ధర్మం. కొందరికి వ్యాపార ధర్మం, కొందరికి వ్యవసాయ ధర్మం, ప్రోదార్యము, అత్యాధ్యాయుడ్డం చేయడం తమ ధర్మంగాకలిగినవా అవధర్మంగా తాము తప్పు తిన్న రాజకీయం పోరాడారు.

"ప్రస్తుతం మనకు స్వరాజ్యం వచ్చింది. మనకు రాజులన్న కాలమునాటి రాజుల జమానాదారు వచ్చింది. శాసనసభల్లో ప్రజాప్రతినిధుల సభల్లో ప్రభుత్వం ఏమైనా పొరపాట్లు చేస్తే దిద్దడానికి సలహాలు ఇవ్వాలి. అంతేగాని చిటికిమాటికి సత్యాగ్రహం చేస్తామంటే మన రాజ్యంలో అర్థరహితం. అది పిచ్చితనమే అవుతుంది. విదేశీ రాజులు ఉన్నప్పుడు అందులో అర్థం ఉన్నది. ధర్మ శాస్త్రం తెలుసుకుని మన ప్రజాప్రతినిధులు రాజ్యాన్ని విస్తరిస్తే శ్రేయస్కరం. పరాయి రాజు మన దేశంపై దండెత్తినప్పుడు మన కేంద్ర ప్రభుత్వ అధినేతలు ధైర్యంగా దేశరక్షణ కార్యక్రమాన్ని కొనసాగించడం ప్రశంసనీయం.

"ధర్మంయొక్క అర్థం ఉండాలి. ప్రజలలో శ్రద్ధ అగ్గలేదు. రాజు ప్రకృతి గలవాడైనా సాత్విక ప్రకృతి కలవాడయినా భాగవదారాధన చేయాలి మానవ జన్మ సార్థకం కావాలంటే. కొందరు పిడికిలిపిడికిలి బియ్యంకోసం పరమాత్ముని ఆరాధిస్తున్నారు. ఆత్మజ్ఞానాన్ని తెలుసుకోవడం విశేషం. జగద్గురు పీఠం దగ్గరకు ప్రజలు ఆత్మశాంతికోసం మనస్సుకు నెమ్మది కలుగుతుందని వస్తున్నారు. వారికట్టి నెమ్మది కలుగుతున్నది.

"దేశంలో సంపదకు కొరతలేదు. సంపద వృద్ధి అవుతూనే వున్నది. అది మంచివనికి దేశరక్షణకు ఖర్చు కావాలి. ప్రజలు అందరు మంచివారు రావాలి. రామాకృష్ణా అనుకునేవారు దేశంకోసం పోరాడండి అని ఎందుకు చెబుతున్నారని మమ్ము అడగవచ్చు. మన మతానికి దేశానికి ప్రమాదం వచ్చినప్పుడు, వాటిని రక్షించుకోవడం మన ప్రధాన కర్తవ్యం".

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి

హైదరాబాద్, జనవరి 1—ఆంధ్రప్రదేశ్ శాసన సభ, సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, జనవరి 2, 3 తేదీలలో కోయంకుంట్ల తాలూకా అనాన్వస్టి బాధిత ప్రాంతాలు సందర్శిస్తారు. జనవరి 4 వ తేదీన ప్రోణచలం వెడతారు. మర్నాడు తిరుపతి సందర్శిస్తారు. 6, 7 తేదీలలో అక్కడ వ్యాయామ విద్యా సమావేశములకు అధ్యక్షత వహిస్తారు. 8 వ తేదీకి కోయిలకుంట్లకు తిరిగి వస్తారు. 17 వ తేదీకి రాజధాని తిరిగి చేరుకుంటారు.

భారత్‌లో అస్తి పంజరాలు

అమెరికాకు విరివిగా ఎగుమతి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 31 : భారత్ నుంచి అమెరికాకు జరిగే ఎగుమతులు పరిశీలిస్తే, మానవ అస్థిపంజరాలు ఎక్కువగా ఎగుమతి అవుతున్నట్లు గోచరిస్తున్నదని పరిశ్రమలమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి పేర్కొన్నట్లు వెల్లడించారు.

భారత్ వారికళాప్రదర్శనం 14 వ వార్షిక జనరేషన్‌లో ప్రారంభోపన్యాసం యిస్తూ, శ్రీ చెన్నారెడ్డి అమెరికన్ వైద్య శాస్త్రాలు చలామణిలో భారతదేశంనుంచి దిగుమతి కాబడిన బొమ్మలు కనుపించుతున్నవని తెలియచేశారు.

భారతలో ప్రతి దేశభక్తుడు కూడా, మన దాదాపుతరం శరీరాన్ని వైద్యకళాశాలకు అప్పగించటానికి ఏర్పాటు చేయాలని డాక్టర్ చెన్నారెడ్డి హితవిచారించారు.

తదిమూలంగా అంత్యక్రియలప్పుడు తగ్గగలదని కూడా శ్రీ చెన్నారెడ్డి పరోక్షిగాఅన్నారు.

రక్షణ నిధికి రు. 7 వేలు సమర్పణ

హైదరాబాదు జిల్లా ఉపాధ్యాయ సంఘం చే

హైదరాబాద్, డిసెంబర్ 31 : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం హైదరాబాదు జిల్లా శాఖ వారు నిన్న జరిగిన జనరల్ కౌన్సిల్ సభలో ఉన్నత పాఠశాలలో ఒక నిధి ఏర్పాటుచేసి, రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డికి దేశ రక్షణ నిధికి రూ. రు 7161—24 కు ఒక చెక్కు అందజేశారు.

కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యాయసంఘం అధ్యక్షుడు శ్రీ ముత్తిరెడ్డి అధ్యక్షత వహించారు.

జిల్లాసరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం. భోజరెడ్డి, ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో ఉపాధ్యాయుల పాత్రను వివరించారు.

షంషాబాద్‌లో కుటుంబనియంత్రణ శిబిరం

హైదరాబాద్, డిసెంబరు 31 : కుటుంబ నియంత్రణ లక్ష్యంతో, రాజేంద్రనగర్ పంచాయతిసమితిలోని షంషాబాద్ గ్రామంలో మూడురోజుల పురుషుల శస్త్రచికిత్స (వాసెక్టమీ) శిబిరానికి హైదరాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎమ్. భోజరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. 200 [illegible] చికిత్స నిమిత్తం పేర్లనమోదుచేసుకున్నారు. శిబిరమైన కార్యక్రమం [illegible] ప్రాంతంలో నిర్వహించబడుతుంది [illegible] అయినా సరిపోని ప్రభుత్వ [illegible] వైద్యాధికారి డాక్టర్ మహమ్మద్ ఫయాజుద్దీన్ సిద్దికీ తత్వాహవంతమైన పరిస్థితిలోనూ, కుటుంబ నియంత్రణ పరిషత్ గ్రామాల్లో బహుళ ప్రచారం పొందింది.

జనాభా అభివృద్ధి దేశం ఆర్థికస్థితిని సంపాదించటానికి గొప్ప ఆటంకం అని యీ సందర్భంలో శ్రీ భోజరెడ్డి పేర్కొన్నారు. కుటుంబనియంత్రణను, మతం అడ్డుకూడదని శ్రీ రెడ్డి వక్కాణించారు.

హైదరాబాద్‌జిల్లా ప్రధాన వైద్యాధికారి కుటుంబ నియంత్రణ ప్రయోజనాలు వివరిస్తూ ప్రసంగించారు.

జిల్లా ఆరోగ్యశాఖ అధికారి జిల్లా పౌర సంబంధాల అధికారి, పాటశాల ప్రధానోపాధ్యాయుడు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు.

డాక్టర్ ఫయాజుద్దీన్ సిద్దికీ వందన సమర్పణ చేశారు.

రాష్ట్రంలో అంతర్జాతీయ డ్రైయినేజి నిపుణుల పర్యటన

హైదరాబాద్, డిసెంబరు 31—ఆరవ అంతర్జాతీయ ఇరిగేషన్ డ్రైయినేజి కమిషన్ ప్రతినిధులు, జనవరి 21 నుంచి 23 దాకా రాష్ట్రంలో పర్యటన జరుపుతారు.

జనవరి 21 వ తేదీన ఉదయం 6 గంటలకు రాజమండ్రి వస్తారు. 8—50 గంటలకు 9—30 గంటలకు మధ్య, ధవళేశ్వరం ఆనకట్ట, హెడ్ వర్క్సును సందర్శిస్తారు. తరువాత రైలులో బయలుదేరి సాయంకాలం విజయవాడ చేరుకుంటారు. ఆ సాయంకాలమే, కృష్ణా బ

EDUCATIONAL

'Account Test for: Executive Officers: Subordinate officers parts: I, II, P.W. D. Deputy Inspectors & Headmasters te ts. Zilla Parishad Employees Account Test. Postal Tuition Offered. Prospectus Free. Apply:- Account Test Institute, Egmore, Madras - 8.

వరంగల్, ఏలూరు, కాకినాడ, విశాఖపట్నం, రాజమండ్రి, మచిలీపట్నం విజయవాడ, గుంటూరు, నెల్లూరు ప్రజలకు విలువైన సలహా

పర్యాటన కార్యక్రమము



మీ జబ్బులకన్నింటికి
కవిరాజ్
పండిట్
దుర్గాదత్తశర్మ
వైద్యవాచస్పతిని సంప్రదించండి

వరంగల్ : 3 జనవరి (ఉ. 7.30 నుండి సా. 4.00) హోటల్ నటరాజ, బోర్డింగ్ అండ్ లాడ్జింగ్, స్టేషన్‌రోడ్, ఫోన్: 262.

ఏలూరు : 4 జనవరి (ఉ. 7.30 నుండి సా. 4.00) వసంతమహల్ లాడ్జి, ఫోన్: 90—A.

కాకినాడ : 5 జనవరి (ఉ. 7.30 నుండి సా. 5.00) హోటల్‌కేవ్ లాడ్జి, వెల్లకాయ్‌రోడ్, ఫోన్ : 261.

విశాఖపట్నం : 6 జనవరి (ఉ. 7.30 నుండి సా. 5.00 వరకు) హోటల్ టిటి, జాలాగార్డెన్స్, ఫోన్ : 2331.

రాజమండ్రి : 7 జనవరి (ఉ. 7.30 నుండి సా. 5.00) శాంతివిహార్, ఫోన్ : 267.

మచిలీపట్నం : 8 జనవరి (ఉ. 7.30 నుండి మ. 2.00) ఇంద్రభవన్ హోటల్, ఫోన్: 16.

విజయవాడ : 8 జనవరి (సా. 4.00 నుండి రా. 7.00), 9జనవరి (ఉ. 7.30నుండి మ.1.00 వరియు సా. 4.00 నుండి రా. 7.00) వెల్‌కంహోటల్, మహతి బిల్డింగ్స్, గాంధినగర్, ఫోన్ : 286.

గుంటూరు : 10 జనవరి (ఉ. 7.30 నుండి సా. 5.00) ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్ రోడ్, ఫోన్ : 181.

నెల్లూరు : 11 జనవరి (ఉ. 7.30 నుండి సా. 5.00) హోటల్ అజంతా, ట్రంక్ రోడ్, ఫోన్ : 100.

క్షణంకూడ ఆలస్యము కాకుండుటకు వీరు విమానంలో ప్రయాణంచేయుదురు.

పై కార్యక్రమము గుర్తించుకొని వారి కొప్ప వైద్య సలహాను పొందండి.

* గుండెజబ్బులు * భగందరము * కీళ్లనొప్పులు * వరములవర్ధనము * మూర్ఛ * ఉబ్బసము * జీర్ణశయ వ్యాధులు * అతి మూత్రము * మూలవ్యాధులు * విపరీత రక్తములు * శ్వేతకుష్ఠు * నంజవ్యాధులు ఇతర రక్తమూలైన అనేక వివరణలకు :

KALPA PHARMACY
NAVARATNA CHOWK
JULLUNDUR CITY
(EAST PUNJAB)

KP NP-12A

హృదయాన్నికదిలించే
ఇంపైన పాటలకు

AIR Ambassador



మాడల్ T-66
3 బాండ్లు 8 ట్రాన్సిస్టర్స్
ధర: 328పానిక పన్ను అదనం

మాడల్ సైన్-ప్రెసిడెంట్
బాండ్లు, 7 ట్రాన్సిస్టర్స్
పోర్టబుల్ రేడియో,
ధర రు. 245, పానిక పన్ను అదనం



మాడల్ HFA-56
5 బాండ్లు, 6 వాల్యులు హై-ఫై
డబుల్ స్పీకర్
ధర రు. 415, పానిక పన్ను అదనం

మాడల్ T-కింగ్
4 బ్యాండు 8 ట్రాన్సిస్టర్స్
ధర రు. 415, పానిక పన్ను అదనం

అమృత్‌సర్ రేడియో కంపెనీ
62, నజఫ్‌గర్ రోడ్, న్యూఢిల్లీ - 15

Interad

ఆంధ్రప్రదేశ్‌లో యాత్రా సౌకర్యాల అభివృద్ధి

ఆర్. టి. సి. కార్యక్రమం: వి.బి.రాజు వెల్లడి

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, జనవరి 1: ఆంధ్రప్రదేశ్‌లో, ఆంధ్రరాష్ట్రంలోని యాత్రా సౌకర్యాల అభివృద్ధి చేయడము గాను, రాష్ట్రప్రభుత్వ రవాణా సంస్థవారు భారత యాత్రా పర్యటనాల అభివృద్ధిపట్టు ఇండియన్ టూరింగ్ సర్వీస్ కార్పొరేషన్ సహకారంతో యాత్రాసర్వీసులను చేపడుతున్నట్లు ఆర్. టి. సి. అధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు నిన్న ఇక్కడ పత్రికా విలేఖరులు గోష్ఠితో తెలియజేశారు.

విద్యా, సాంస్కృతిక, చారిత్రక కార్యక్రమాలపై యాత్రలకు వెళ్లేవారి సౌకర్యార్థం కంట్రాక్టు బస్సులు కూడా ప్రవేశపెడుతున్నట్లు శ్రీ రాజు వెల్లడించారు. విశాఖ యాత్రలకు వెళ్లేందుకు కూడా దూరప్రాంతాలకు బస్సులు ప్రవేశపెడతారు.

ఆర్. టి. సి. బస్సు సర్వీసుల విస్తరణ గురించి శ్రీ రాజు ప్రస్తావించి దూర ప్రాంతం సర్వీసులను, అంతరాష్ట్ర సర్వీసులను తాము ఇప్పుడు అధిక ప్రాధాన్యం యిస్తున్నట్లు తెల్పారు. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకులకు సదుపాయాలు కలుగజేసేందుకు కూడా ప్రాధాన్యం యిస్తున్నట్లు చెప్పారు.

విజయవాడ పరిసరి ప్రయాణీకులను సమీకరించే కేంద్రంగాను ఉంటుందని ఆయన అన్నారు. దక్షిణదిక్కు వెళ్లేందుకు ముఖద్వారాలైన ఒంగోలు, కర్నూలు కూడా ఇట్టి కేంద్రాలుగానుండగలవని ఆయన వివరించారు.

ప్రతి 60, 70 మైళ్లకు విశ్రాంతి గృహాలు ఏర్పాటు చేయడానికి సంకల్పించినట్లు శ్రీ రాజు పేర్కొన్నారు. రైల్వేలు, విద్యుచ్ఛక్తిశాఖ వారి ఆర్. టి. సి వారికి కంట్రోల్ పద్ధతి కట్టుదిట్టంగా లేదని కావున స్వంతంగా టెలిప్రింటర్ సర్వీసు, లేదా టెలి కమ్యూనికేషన్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని యోచిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. అలా చేయడం వల్ల మార్గమధ్యంలో ఆగిపోయిన బస్సులు, ప్రయాణాలు సరిచేసి తెలుపుకోడానికి వీలుపడుతుందని ఆయన అన్నారు.

ప్రతి 30 మైళ్లకు అవసరమైనబస్సుతో స్పేర్ బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెల్పారు. తిరుపతి తీర్థంలో ఆర్. టి. సి. బస్సులను కలిపే ముఖ్య కేంద్రం కాగలదని ఆయన అన్నారు. ఇక్కడ సిబ్బందికి 150 గృహాలు నిర్మించనున్నట్లు శ్రీ రాజు వెల్లడించారు.

తిరుపతిలో కూడ 'మనోరమ' బస్సు ఏర్పాటు చేయడానికి, సిటీ సర్వీసు సౌకర్యం కలుగజేసేందుకు అవసరమైన విధంగా తోడ్పడగలమని ఆయన హామీ ఇచ్చారు. దూరప్రాంతం నుంచి పరవరి టికెట్లతో వస్తున్న ప్రయాణీకులు వెంటనే కొండపైకి వెళ్లేందుకు ప్రత్యేకంగా కొన్ని బస్సులు వుంచే విషయం గురించి తాను టి. టి. దేవస్థానం అధికారులతో చర్చించగలనని శ్రీ రాజు వివరించారు.

సాంకేతిక సిబ్బందికి ముఖ్యమైనచోట్ల శిక్షణ యిచ్చే ఆర్. టి. సి. విభాగం గురించి శ్రీ రాజు వివరించారు. డ్రైవర్లకు కూడా యంత్ర విషయాలలో శిక్షణ ఇస్తారు.

రోడ్డు రవాణా సంస్థ ప్రధాన నిర్వహణాధికారి శ్రీ రామారావు, ప్రభుత్వపరిపాలనాధికారి శ్రీ రాజు పాల్గొన్నారు.

—:o:—

మంత్రుల పర్యటన

("ఆంధ్రపత్రిక" విలేఖరి)

హైదరాబాద్, డిసెంబర్ 31 : ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి జనవరి 3వ తేదీన చిత్తూరు వెళ్లి, 4వ తేదీ ద్రోణాచలం తాలూకాలో పర్యటన చేస్తారు. అనంతరం ముఖ్యమంత్రి అనంతపురంజిల్లాపరిషత్తు సభ్యుల సహవాసంలో ప్రసంగిస్తారు. అనంతపురంజిల్లాలో, 5, 6 తేదీలలో పర్యటన జరుపుతారు. జనవరి 6 సాయంకాలము, కదిరిలో బహిరంగసభలో ఉపన్యసిస్తారు. బెంగుళూరుమీదుగా విమానంలో 7వ తేదీన రాజధానికి తిరిగివస్తారు.

* * *

పంచాయితీరాజ్య శాఖమంత్రి డాక్టర్. ఎం.ఎస్. లక్ష్మీ సరోజయ్య, జనవరి 4న జయపురం దేరి, విశాఖపట్నం వెడతారు. 5వ తేదీన సింహాచలంక్షేత్రం దర్శిస్తారు. 6వ తేదీన, హిందూస్థాన్ హౌకనిర్మాణ కేంద్రం సందర్శించి, తీరంలో పాడువు పద్ధతి అమలుకు ప్రారంభంచేస్తారు. అనంతరము అరకు వెళ్లి అక్కడ నమితి సభ్యులను అధికారులను, అనధికారులను కలిసికొంటారు. మర్నాడుప్రాజెక్టు పనులను పరిశీలిస్తారు. జనవరి 9కి రాజధానికి తిరిగి చేరుకుంటారు.

* * *

సాంఘిక సంక్షేమమంత్రి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి, జనవరి 5న మహబూబ్‌నగర్‌వెళ్లి అక్కడ జిల్లా అధికారులు, అనధికారులు, హరిజన గిరిజన శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు పాల్గొనే సహవాసానికి హాజరవుతారు. ఆ సాయంకాలమే రాజధానికి తిరిగి వస్తారు.

—:o:—

హిందీ పండిట్ ట్రెయినింగు పరీక్షలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 31 : కొత్త పరీక్షల సవరించి హిందీ పండిట్ ట్రయినింగు సర్టిఫికేటు పరీక్షలు ఆ కోర్సు ప్రవేశపెట్టబడిన అన్నికేంద్రాలలో, 1966 జూలైలో జరుగగలవని ప్రకటించబడినది.

పాత ప్రణాళికక్రింద పరీక్ష లేని జరుగవని ఇప్పటి పరీక్షల కమిషనర్ తెలియజేస్తున్నారు.

విద్యాంగంలో పురోగమనం

కర్నూలు సభలో శ్రీ బలరామరెడ్డి వివరణ

("స్వకీయ విలేఖరి")

కర్నూలు, జనవరి 1—విద్యారంగం విస్తరణ నిమిత్తమై సాధ్యమైనంతమేరకు, ముఖ్యంగా సెకండరీ విద్యావ్యాప్తి గణనీయంగా జరిగిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ అద్దూరు బలరామరెడ్డి ఇక్కడ పేర్కొన్నారు.

ఇక్కడ ప్రభుత్వ ట్రైనింగు కళాశాల, మోడల్ స్కూలు విద్యార్థులు, సిబ్బంది సమక్షంలో శ్రీ బలరామరెడ్డి ప్రసంగిస్తూ, అత్యవసర పరిస్థితి దృష్ట్యా, విద్య పథకాలలో కోత విధింపు జరిగిందని, విద్యారంగంలో ఇంతవరకు సాధించిన ప్రగతి కట్టుదిట్టంచేసే విషయంపైదృష్టికేంద్రీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు. అన్ని స్థాయిలలోను విద్యా ప్రమాణాలు మెరుగు పరచేందుకు వీలుగా సాధన సామగ్రి సమకూర్చి మంచి వాతావరణం కల్పించేందుకు ప్రత్న సహకరించనున్నట్లు ఆయన తెల్పారు. కళాశాల సమీపంలో వసతి గృహాలు నిర్మించాలని చేసిన అభ్యర్థన గురించి మంత్రి ప్రస్తావించి అత్యవసర పరిస్థితి మూలంగా, బాలుర హాస్టల్ నిర్మాణం పని మంజూరును రద్దు చేసినట్లు వివరించారు. కళాశాలలోని మహిళలు వసతి గృహం ఏర్పాటుకు భవనం సమకూర్చే విషయం పరిశీలించగలమని శ్రీ బలరామరెడ్డి వివరించారు.

ఈ సభకు కర్నూలు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. విజయ భాస్కరరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ జీవరత్నం జాన్ మంత్రికి స్వాగతం చెప్పారు. ట్రైనింగు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. ఎస్. లక్ష్మణరావు నివేదిక చదువుతూ కర్నూలు కళాశాలలో ఎం. ఇ. డి. కోర్సులు పునరుద్ధరించవలసిందిగా అభ్యర్థించారు.

నిమ్నజాతుల పరిస్థితి మెరుగుపరచే చర్యలు

రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి సిఫార్సులు చేయనున్నట్లు సదాలక్ష్మి ప్రకటన

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, డిసెంబర్ 31 : ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమశాఖ మంత్రిణి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి ఇక్కడ జిల్లాపరిషత్తు హాలులో జరిగిన కర్నూలుజిల్లా నిమ్నజాతుల, నిమ్నతెగల, వెనుకబడిన తరగతుల సంఘం సమావేశంలో మాట్లాడుతూ, శ్రీ హరిశ్చంద్ర పాదా సంఘం సిఫార్సులను విమర్శించారు.

ఆ సిఫార్సులు నిమ్నకులాలు, నిమ్నతెగలు ప్రయోజనాలను తగ్గిస్తున్నాయే గాక అవి అభిప్రాయం వ్యక్తపరచారు. తాను జరుపుతున్న రాష్ట్రపర్యటనలో నిమ్నజాతులు, తెగల పరిస్థితి మెరుగుపరచ గురించి ప్రజాభిప్రాయం సేకరిస్తున్నట్లు ఆమె తెల్పారు. నిమ్నకులాలు, తెగల జాబితాలను పదేండ్లవ్యవధిలో కేంద్ర ప్రభుత్వం సవరించడంవల్ల వెనుకబడిన తరగతులు, కులాలకు ఏర్పడే ప్రతికూల పరిస్థితి గురించి వాస్తవపరిస్థితులను ఆమె స్వయంగా ఈ పర్యటనలో తెలుసుకుంటారు. ఆమె ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులతో చర్చలు జరిపారు. పార్లమెంటు ఉభయ సభలలోనగల ఆంధ్రప్రదేశ్‌కుచెందిన నిమ్నజాతులు, కులాల సభ్యులతో జనవరి 24 వ తేదీన హైదరాబాద్‌లో ఆమె చర్చలు జరుపుతారు. ఆమె సేకరించే సమాచారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు వచ్చే ఫిబ్రవరి 1 వ తేదీన తమ సిఫార్సులు కేంద్రప్రభుత్వానికి అందజేస్తారు.

రాష్ట్రంలోని అభిప్రాయంప్రస్తావనతో కర్నూలుజిల్లా వెనుకబడిన తరగతులవారు వ్యక్తపరచిన అభిప్రాయంత్యాగం రాష్ట్రంలో 'మాల' కులం నిమ్నజాతుల జాబితా నుంచి తొలగించరాదని శ్రీమతి సదాలక్ష్మి వివరించారు. రాయలసీమలోని లోయవారిని నిమ్నజాతులలో చేర్చేందుకు తోడ్పడగలమని—వాగ్దానం చేశారు.

అనంతరం కర్నూలుజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ, కర్నూలుజిల్లాలోని చెంచేసి, అనధికారులను కూడా నిమ్నజాతులలో చేర్చాలని సూచించారు.

శ్రీ పిత్రి జయరాజ (ఎం. ఎల్. ఎ.), శ్రీ ఎన్. కె. లింగం గారలు కూడా ప్రసంగించారు.

శ్రీమతి సదాలక్ష్మి పత్రికావిలేఖరులతో ఇష్టాగోష్ఠిగామాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి సిఫార్సులు చేయడానికి తీసుకోవలసిన చర్యలను పురస్కరించుకొని, నిమ్నజాతులు, తెగలు, వెనుకబడిన తరగతులు జాబితాలను ఖచ్చితంగా తెలుసుకోనేందుకు తాను జనవరి 7 వ తేదీన హైదరాబాద్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోను, ఇతర అధికారులతోను మంతనాలు జరుపనున్నట్లువెల్లడించారు.

దామన్నగూడెంవద్ద ఆనకట్ట నిర్మాణం

ముఖ్యమంత్రికి అభ్యర్థన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్ జనవరి 1 : నల్గొండ తాలూకాలోని పగిడిముర్రి—నిరసనపట్ల మధ్య దామన్నగూడెం సమీపంలో ఆనకట్ట నిర్మించేందుకు దర్యాప్తు జరిపించవలసినదిగా శాసన మండలి సభ్యుడు శ్రీ సి.హెచ్. శంకరరావు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి విజ్ఞప్తిచేశారు.

శ్రీ శంకరరావు ముఖ్యమంత్రికి సమర్పించిన విజ్ఞాపనపత్రంలో ఇలా పేర్కొన్నారు. "ఈ ఆనకట్టవల్ల, ఈ గడ్డు రోజుల్లో పలు గ్రామస్థులకు జీవనాధారం ఏర్పడుతుంది. పైల సముద్రం చెరువుకు నీటి సరఫరాకు రెండు స్లూయిస్‌లు ఏర్పాటుచేస్తే అందులో వర్షకాలంలో నీరు ఉండి శాశ్వతంగా దాదాపు 3 వేల ఎకరాల సాగుకు నీరు అందజేస్తుంది.

"కొండాపురం, లాలయ్యగూడావద్ద రెండు రిజర్వాయర్‌లు ఏర్పాటుచేయగలిగితే అదనంగా 3 వేల ఎకరాల ఆయకట్టు ఏర్పడుతుంది. ఇద్వారా ఈ ప్రాంతం అంతా సారవంతమై లోయర్ గడ్డు సమస్య చాలవరకూ పరిష్కారం కాగలదు".

—o—

భారత్-పాక్ సమస్యల పరిష్కారం

తాష్కెంట్ సభ తోడ్పడగలదని శ్రీ బ్రహ్మయ్య ఆశాభావం

హైదరాబాద్, డిసెంబర్ 31 : "జనవరిలో జరుగనున్న తాష్కెంట్ సహవాసం వల్ల పాకిస్తాన్‌తో మనకుగల సమస్యలు శాంతియుతంగా పరిష్కారం కావడానికి అవకాశం ఏర్పడుతుందని భావించుదాము" అని శాసనమండలి అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య 27వ తేదీన హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రంనుంచి మాట్లాడుతూ తెలియజేశారు.

శ్రీ బ్రహ్మయ్య, దేశాన్ని ఎదుర్కొన్న సమస్యలను గురించి ప్రస్తావిస్తూ ఇలా చెప్పారు "రాజకీయం నిరంతరమూ పరిణామం చెందుతూనే ఉంటుంది. దానికి స్థంభింపచేయడం సాధ్యంకాదు. కొత్త పంగతులు కొత్త సమస్యలు ఆవిర్భవిస్తూ మరికొన్ని ఇట్టి పరంపరలే ఎప్పుడూ పాకుతూ ఉంటాయి."

రాష్ట్రవార్తలు

"మనస్సును అదుపులో పెట్టాలి"

శృంగేరీ జగద్గురువుల ప్రబోధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

నంద్యాల, డిసెంబరు 31—"మానవులు చెడుతలపులను బట్టి బెట్టి నదారోపణలు చేస్తూ సన్మార్గ ప్రవర్తనలో పుండరి. కార్య సిద్ధి పరో, భంగపాటు కలిగి నుడు, నిస్పృహులు కారాదు. చేడుమంను, శాస్త్రములను ప్రమాణంగా పెట్టుకొని శ్రద్ధాధారతో జీవిత లక్ష్యాన్ని సాధించాలి" అని జగద్గురు శ్రీ శృంగేరీ శారదా చంద్రమౌళీశ్వర పీఠాధిపతులు శ్రీమదభినవ విద్యాతీర్థస్వామి,నంద్యాలలో, 24 వ తేదీ, భీమేశ్వరస్వామి ఆలయంలో ప్రజలను ప్రబోధిస్తూ తెలియచేశారు. స్వాములవారు, అహోబిలంనుంచి నంద్యాలకు వచ్చినప్పుడు అనేక మంది భక్తులు వారిని దర్శనంచేసి వారికి ఘనమైన స్వాగతం యిచ్చి, వారి పాదపూజ చేశారు. శ్రీ శృంగేరీస్వాములవారు మానవుని యొక్క మనస్సును, మర్కటముతో పోలుస్తూ ఆదిశంకరులు, రచించిన శివానందలహరిలోని శ్లోకాన్ని ప్రస్తావిస్తూ మానవుడు భక్తి అనే త్రాటితో, మనస్సనే మర్కటాన్ని కట్టివేసినప్పుడే, ఈశ్వరుని పొందగలడన్నారు. శ్రీస్వామి వారిలా చెప్పారు.

"మనం అనేది జీవితము యొక్క ఒక శాఖ కాదు. ఈశ్వరుని పొందటానికి మానవుడు జన్మమెత్తాడు. మానవ జన్మ చాలా దుర్లభమైంది. మానవుడు జీవితాన్ని ధర్మశాస్త్రములో నిబంధించిన రీతిలో నడుపుకోవాలి. ఏదో కొద్ది సేపు ముక్కు మూసుకుని కూర్చుంటే పరిపూర్ణుడనే దృష్టి కూడదు. మనం చేసే ప్రతి పనిని పరమాత్ముడు చూస్తూవుంటాడు. దేవుని ముఖం చూసే మనం ప్రతి పని చేయాలి. చేసిన ప్రతిపని ఈశ్వరార్పణం కావాలి. ఈశ్వరుడు సర్వాంతర్యామి. ఈశ్వర సంకల్పం, లేనిదే అణువు కూడా కదలదు. అట్టి తప్పించుకొని, ఒక క్షణం కూడా మనం మనలేము. ఉదయం నిదురలేచింది మొదలు పడుకోబోయేవరకు, ఏ పని చేసినా ఈశ్వరుని చూసి ఈశ్వరార్పణంగానే చేయాలి" స్వాములవారు స్థానిక పండితులకు, పంచాయతీ లిచ్చి సత్కరించారు. భక్తులకు, మంత్రాక్షతలు, ఫలప్రసాదాలు ఆశీర్వచన పూర్వకంగా ఇచ్చారు.

గుంటూరులో శృంగేరీ స్వామి కార్యక్రమం

గుంటూరు, జనవరి 1 : శ్రీశ్రీశ్రీ శృంగేరీ జగద్గురు శంకరాచార్యస్వామి జనవరి 6వారం మధ్యలో గుంటూరు వస్తున్నారు. ఫిబ్రవరి 9వ తేదీన గుంటూరులోని పార్వతీపురంలో శ్రీ శృంగేరీ శంకరమఠంలో శ్రీ శారదాప్రతిష్ఠ, శతచండీ మహారుద్రయాగాలు శ్రీ స్వామివారి ఆశీస్సులతో జరుగుతాయని కన్వీనరు శ్రీ విసిపాముల సీతారామయ్య కోరుతూ వివరాలకు శ్రీ విష్ణుబొట్ల శ్రీరామచంద్రమూర్తి (7 3/2 అరండలపేట, గుంటూరు—2, ఫోన్ 1301)కి వ్రాయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉంపుడుకత్తె హత్య : ముద్దాయికి జీవితఖైదు

హైదరాబాద్, డిసెంబరు 31—వీరమ్మ అనే స్త్రీని హత్యచేసిన నేరానికి బి. సుబ్బారావు అను వ్యక్తికి జీవిత ఖైదు విధిస్తూ జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ అప్పల నరసయ్య తీర్పు చెప్పారు.

ముద్దాయికి వీరమ్మతో అక్రమ సంబంధం వున్నట్లు ప్రాసిక్యూషన్ కథనం. వీరమ్మ మరొక వ్యక్తిని ప్రేమిస్తోందనే అనుమానంతో సుబ్బారావు కోపోద్రిక్తుడై ఆమెను గొంతు పిసికి చంపివేసి, మృతదేహాన్ని బావిలో పడవేశాడు. ఆమె నగలను కూడా అపహరించుకున్నాడు.

అభియోగాలు కప్పిపుచ్చేందుకు నేరానికి రెండు నెలలు, అక్రమంగా అభిరామ్ తొలగించిన దేహాన్ని మరి రెండు సంవత్సరాలు నిలిచేటానికి కారాగార వాస శిక్ష విధిస్తూ సెషన్సు జడ్జి తీర్పు చెప్పారు.

రేడియో గ్రామీణ సంఘాల సంఘం

జానపద సంగీతం సేకరించాలని సిఫార్సు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 31 : ఆంధ్రదేశంలో జానపద సంగీతం లుప్తమైపోతోంది కనుక దీన్ని సేకరించి కొంత ఉపయోగకరమైన కృషి చేయాలని హైదరాబాద్ రేడియో స్టేషన్ డైరెక్టరు శ్రీ ఎ. వీర భద్రరావు ప్రకటించారు. జాతీయ సంగీతాన్ని రక్షించి భద్రపరచటానికి యింకా తీవ్రమైన కృషి జరుగుతుందని ఆయన ప్రకటించారు.

రేడియో గ్రామీణ గోష్ఠి కార్యక్రమంలో వ్యవసాయవార్తలు బులెటిన్ ప్రసారం చేయాలని ఆత్యయిక పరిస్థితులకు సంబంధించిన కార్యక్రమాలతో 'రీక్రూట్ కార్యక్రమం' పట్ల ఆమోదం పొందినదని సిఫార్సు చేశారు.

అవనిగడ్డలో బస్సు డిపో

వి. బి రాజుకు అభ్యర్థన

విజయవాడ, జనవరి 1 : రెండున్నర లక్షల జనాభా కలిగిన దివితాలూకా ప్రజలు బస్సు సౌకర్యాలు లేక బాధపడుతున్నారని, బందరు, విజయవాడ, గుడివాడ, ఏలూరు ప్రాంతాల నుండి రోజూ 40 బస్సులు అవనిగడ్డమీదుగా పోతాయని అందువల్ల అవనిగడ్డలో బస్సు స్టాండు ఏర్పాటు చేయవలసిందిగా యీ ఉదయం యిక్కడ ప్రభుత్వ అతిథిగృహంలో ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ వి. బి. రాజుకు కృష్ణా జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ మండలి కృష్ణారావు, దివితాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మత్తి హనుమంతరావు విజ్ఞప్తి చేశారు. బస్సు డిపోకు అనువైన స్థలం, భవనం తాత్కాలికంగా యిస్తుటకుకూడ ఏర్పాట్లు జరిగాయని వారు తెలియజేశారు.

అధికారులతో చర్చించి, సదుపాయం చేయగలమని శ్రీ రాజు వారికి చెప్పారు.

భారత్ అణుబాంబును ఉత్పత్తి చేయాలి

రాజమండ్రిలో శ్రీ బ్రజ్‌రాజ్ వ్యాస్ ప్రకటన

రాజమండ్రి, డిసెంబర్ 31 : భారతీయ జనసంఘ అధ్యక్షుడు శ్రీ బ్రజ్‌రాజ్ వ్యాస్ నేటి ఉదయం యిక్కడకు వచ్చారు. శ్రీయుతులు అవసరాల రామారావు, వేలూరు వెంకట్రామయ్య, వెచ్చా నాగరాజు, సంపత్కుమార్‌బాగ్ ప్రభృతులు ఆయనకు స్వాగతమిచ్చారు.

శ్రీ వ్యాస్ ఆతర్వాత పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ, భారతదేశం అణుబాంబును ఉత్పత్తిచేయడం అత్యవసరమని, నాగిరెడ్డి హుల విషయంలో ప్రభుత్వం తన బుజ్జగింపు విధానాన్ని మార్చుకోవాలని పేర్కొన్నారు.

అభివృద్ధి ప్రణాళికలను అయన సమీక్షిస్తూ దేశం అన్నిరంగాలలో శీఘ్ర గతిని స్వయంపమృద్ధిని సాధించడానికి వీలుగా ప్రణాళికలను రూపొందించాలన్నారు.

పాకిస్తాన్ దురాక్రమణ సమయంలో దేశంలోని, ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాలలోని ముస్లింలు దేశభక్తిని ప్రదర్శించారని ఆయన అన్నారు.

ఫకూన్స్, ఆజాద్ పాకిస్తాన్ ఉద్యమాలను భారత ప్రభుత్వం సమర్థించాలని ఆయన కోరారు. (స్వ. వి.)

బందరులో ప్రణాళికా ప్రచార సదస్సు

జనవరి 5 నుంచి ప్రారంభం

బందరు, డిసెంబర్ 31 : కృష్ణాజిల్లా భారత్‌సేవక్ సమాజ ఆధ్వర్యాన జనవరి, 5వ తేదీన ఇక్కడ జిల్లాస్థాయిలో ప్రణాళికా ప్రచార సదస్సు జరుగుతుంది. కేంద్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షత వహిస్తారు. కేంద్ర సరఫరా శాఖ మంత్రి శ్రీ కె. లక్ష్మీరావయ్య సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తారు.

ఈ సదస్సు జనవరి 5వ తేదీనుంచి మూడురోజులపాటు జరుగుతుంది.

సాంఘిక కార్యకర్తలు, జిల్లాపరిషత్తులు పంచాయితీ సమితులు, సహకార సంఘాలు, సాంస్కృతిక సంస్థలు, ప్రభుత్వోద్యోగులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతినిధులుగా ఈ సదస్సులో పాల్గొనవచ్చును, ప్రతినిధులు వసతి భోజన సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా భారత్ సేవక్ సమాజ అధ్యక్షుడు శ్రీ టి. బాలకోటేశ్వరరావు తెలియజేస్తున్నారు.

** దినఫలం **

జనవరి 3 సోమవారం రాత్రి గం. 8—28 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిదికాదు. 4 మంగళవారం సాయంత్రం గం. 6—5 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. మధ్యాహ్నం గం. 11—28 వరకు నక్షత్రం మంచిదికాదు. తరువాత మంచిది.

ప్రయాణాలకు జనవరి 3 సోమవారం రాత్రి గం. 8—28వరకు తిథి మంచిది. తరువాత మంచిది కాదు. నక్షత్రం మంచిది కాదు. (మధ్యాహ్నం గం.12—1 వరకు దిశయోగం మంచిదికాదు. తరువాతస్థిరయోగంపనిచ్యాయం.)

4 మంగళవారం సాయంత్రం గం. 6—50 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. మధ్యాహ్నం గం. 11—28 వరకు నక్షత్రం మంచిదికాదు. (గదాయోగం మంచిదికాదు) తరువాత సామ్యాం. (మాతంగయోగం మంచిది).

(పర్వజ్ఞమును, దుర్ముహూర్తమును గడు నించువలెను).

జన్మదినఫలం

జనవరి 3 : వృత్తివ్యాపారాల్లో మీరు యిదివరకు యెంతో ప్రయత్నం చేసి విరాశ చెందిన వ్యవహారాలు కూడా యిప్పుడు సానుకూలమవుతాయి. కొన్ని వ్యవహారాల్లో అధిక వ్యయం జరగడంవలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు యేర్పడతాయి. ఆరోగ్యం ప్రస్తుతం బాగా వున్నా, నిర్లక్ష్యం చేయతగదు. కుటుంబ సంతోషం లభిస్తుంది. విద్యార్థులు కొంచెం శ్రమపడ్డ కృతార్థులు కాగలరు.

3.1.1966 సోమవారం

(శక సం. 1887 పుష్యమాసం 13

మేషం

వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరుతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వస్త్ర వ్యాపారులకు, కంట్రాక్టర్లకు మంచి సమయం. భరణీనక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

వృషభం

కొన్ని వ్యవహారాల్లో మీరు యింతమంచిగా ప్రవర్తించినా అది యితరులకు చెడుగానే కన్పిస్తుంది. వ్యాపారంలో మీతాలూకు వస్తువులు పోవచ్చును. పుణ్యకార్యాలుచేస్తారు. కృత్తికానక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

వృత్తివ్యాపారాల్లో ముఖ్యమైన వ్యవహారాలు యీ దినం పూర్తిచేయడం మంచిది. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ఆర్ద్రానక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలాఅవసరం.

కర్కాటకం

అదాయంమాట యెలాగవున్నా, అన్ని వ్యవహారాల్లోను గౌరవప్రాబల్యాలు బాగా

ఆర్థిక విధానంలో అవసరమైతే మార్పులు

నూతన ఆర్థికమంత్రి సచీంద్రచౌధురి ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 1:

అవసరమైతే ఆర్థిక విధానాలు కొన్నింటిలో కొంతమార్పు వుండగలదని కొత్త కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ సచీంద్ర చౌధురి నేటిరాత్రి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పేర్కొన్నారు. అయితే యీ విషయంపై అయన వివరణ ఏమీ యివ్వలేదు.

దేశాన్ని ఆర్థికంగాను; సైనికంగాను బలపర్చటమే తన ఆశయమని, పేదవ ఆందరికీ న్యాయసమ్మతంగా పంపిణీ కావాలని ధనవంతులకు, పేదవారికిగల తేడా బాగా తగ్గేలా కృషి చేయడమే తన ధ్యేయమని శ్రీ చౌధురీ అన్నారు.

"ఏ వ్యవస్థలోనైనా ముందుకు పోడానికి కొంత మెరుగుపాటుకు అవకాశం వుండాలి. తాను అనుసరించే ఆర్థిక విధానాలకు లక్ష్యమెప్పుడు దేశం పరిస్థితి మరింత మేలుగా వుండేలా చూడటమేనని ఆయన వివరించారు.

తాను యీ పదవికి కొత్తవాడే అయినప్పటికీ వచ్చే ఆర్థికసంవత్సరానికిగాను బడ్జెట్ నిర్మిత సమయానికే, అనగా ఫిబ్రవరిలోని ఆఖరి వరోజు నాడు సమర్పించడం జరుగుతుందని ఆయన ప్రకటించారు.

భారతదేశం ప్రస్తుతం రాజకీయ ఆర్థిక క్లిష్టతలను యెదుర్కొంటున్నది. ఇందుకు కారణం మనం కాదు. మన పొరుగునున్న రాజ్యాలు యిందుకు కారణాలు. అయితే మనం పొంతకాల్లమీద నిలబడి, మన యుద్ధాలు మనమే పోరాడకపోయినట్లయితే మన పని యీనికి యెవరూ తారు."

ఆయన యిలా అన్నారు: తమకు తాము సహాయపడ్డవారికి దేవుడు సహాయం చేస్తాడన్న సామెతలాగ మనదేశం స్వయంసమృద్ధవంతం కావాలి.

శ్రీ కృష్ణమాచారి శ్రీ చౌధురిప్రత్యేకంగా ప్రశంసిస్తూ ఆయన రాజీనామాకు కారణాలు యేవైనా, ఆయన భారతదేశం యింతవరకు పొందిన గొప్ప ఆర్థిక మంత్రులలో వొకరని, సమర్థుడు, మేధావి అని పేర్కొన్నారు.

కంట్రోళ్ల ఎత్తివేత విషయమై ప్రశ్నించగా, తాను కొత్తగా పదవీస్వీకారం చేసివున్న ఈ తరుణంలో యేమీ చెప్పలేమని ఆయన అన్నారు.

నేడులరివారం అయ్యినప్పటికీ నూతనఆర్థిక మంత్రి శ్రీ సచీంద్రచౌధురి తమ కార్యాలయములో కూర్చుని ముఖ్యమైన ఫైళ్లను చూచారు. ఎల్లండి ఆయన కలకత్తాకు వెళ్లి అక్కడ మూడు రోజులు గడిపి తిరిగి వస్తారు.

నేటి ఉదయం, మధ్యాహ్నంకూడ జనపథ్‌లోని శ్రీ సచీంద్రచౌధురి గృహానికి వెళ్లి అనేకమంది శ్రేయోభిలాషులు ఆయనను అభినందించారు. వీరిలో పలువురు పార్లమెంటు సభ్యులు ఉన్నారు.

కృష్ణమాచారి

నేడు లేదా రేపు కృష్ణమాచారి షిజాన్ రోడ్డులోని 87 నెంబరు భవనంలోనికి మారుతారు. ప్రస్తుతం శ్రీ కృష్ణమాచారి నివాసమైన త్రియార్క్ ప్లేస్ భవనంలోకి నూతన ఆర్థికమంత్రి త్వరలో ప్రవేశిస్తారు.

వియత్నాంలో శాంతికి అమెరికా గట్టికృషి

ప్రపంచ రాజధానుల్లో ఉన్నత దౌత్యాధికారుల చర్యలు

లండన్, జనవరి 1: వియత్నాంలో శాంతిని సాధించేందుకు మార్గాలను అన్వేషించటంలో అమెరికన్ సీనియర్ అధికారులు ప్రపంచ రాజధానులలో ప్రముఖ రాజకీయవేత్తలతో చర్చలు కొనసాగిస్తూనే ఉన్నారు.

ప్రాగ్‌లో మంటుకు ఈ ప్రయత్నాలపై చెకోస్లొవేకియా విదేశాంగమంత్రి శ్రీ వాక్లావ్ డేవిడ్ వ్యాఖ్యానిస్తూ, ప్రజలను మోసంచేసే చర్యలు ఇవి అని అన్నారు.

వైపోలో అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ హంఫ్రీ బాంగ్‌కైసేక్‌తో వియత్నాంపై చర్చలు జరిపారు. వియత్నాం సమస్యపై అమెరికాను తమదేశం పూర్తిగా బలపర్చగలదని చాంగ్‌కైసేక్ అన్నారు.

శ్రీ జాన్సన్ వద్దనుండి తెల్సిన ప్రత్యేక సందేశాన్ని అమెరికా అధ్యక్షుని ప్రత్యేక దూత శ్రీ హారిమన్ దుయిగ్‌స్టాలియా అధ్యక్షునికి అందజేసినట్లు టాంజిగ్ వార్తాసంస్థ తెలియజేసింది.

శ్రీ హారిమన్ యుగోస్లావియా అధ్యక్షుడు టిటోను బ్రొడోలోని ఆయన గృహంలో కలుసుకున్నారు.

బ్రిటిష్ ప్రధాని శ్రీ విల్సన్‌తో చర్చలు జరిపేందుకు అమెరికా ప్రత్యేక దూత శ్రీ గోల్డ్‌బర్గ్ నేడు లండన్ రావలసి ఉన్నది. అయితే అమెరికాలో ఆయనబత్తగారు చనిపోవటంచేత తమ ప్రయాణాన్ని తగ్గించుకున్నారు.

—:o:—

అగర్తాలా, జనవరి 1: గత డిసెంబరు 27 వ తేదీన త్రిపురలోని బిజయ్‌నగర్ గ్రామంలో జరిగిన ఒక సంఘర్షణలో ఒక పాకిస్తానీ ముజాహిద్ వధించబడ్డారు.

తాష్కెంట్ సమావేశం

అయూబ్ ఖాన్ ప్రకటన

రావల్పిండి, జనవరి 1: భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని తాష్కెంట్‌లో తాను 'నిష్కర్షగా మాట్లాడి' కల్పుకుంటానని పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడిక్కడ ప్రకటించారు. అయితే తాష్కెంట్ సమావేశం ఈ ఉపఖండంయొక్క చరిత్రలోనే ఒక 'మలుపు' కాగల అవకాశాలు ఉన్నాయని కూడా ఆయన పేర్కొన్నారు. ప్రతినెలా ఒకటో తారీఖున చేసే రేడియో ప్రసంగంలో శ్రీ అయూబ్‌ఖాన్ ఇలా అన్నారు: "రష్యా ప్రధాని శ్రీ కోసిగిన్ జమ్మూ కాశ్మీర్ సమస్య అనే "చిక్కుముడి" లాంటి సమస్యను పరిష్కరించగలిగితే ఈ ఉపఖండ వాసులంతా—60 కోట్లమందికూడా కృతజ్ఞత చూపగలరు".

"పాకిస్తాన్ ఉద్దేశమొక్కటే. జమ్మూ కాశ్మీర్ ప్రజలు తమకు తామే వారు పాక్‌లో ఉండాలో భారత్‌లో ఉండాలో నిర్ణయించుకోవాలన్నదే పాక్ కోరిక" తాష్కెంట్‌కు నేను ఒక పరిష్కారంకోసమే వెళ్తున్నాను కాని ఆ పరిష్కారం చాలా న్యాయమైనదీ, గౌరవప్రదమైనదీకావాలి" అని ఆయన అన్నారు.

దక్షిణాదిన ప్రాంతీయ చక్కెర సంస్థ

పరిశీలనకై కేంద్రంచే సంఘం ఏర్పాటు

కోయంబత్తూరు, జనవరి 1: దక్షిణాదిన ఒక ప్రాంతీయ చక్కెర సంస్థను వెలకొల్పవలసిన అవసరము దృష్ట్యా, ఆ రాష్ట్రాలలోని చక్కెర పరిశ్రమను ఎదుర్కొంటున్న ప్రాంతీయుల సమస్యలను పరిశీలించేందుకు లోక్‌సభ సభ్యుడు శ్రీ పి.ఆర్. రామకృష్ణన్ అధ్యక్షతను కేంద్రప్రభుత్వము అరుగురు సభ్యులతో ఒక సంఘాన్ని నియమించింది.

ప్రస్తుతం కాన్పూరులో ఒక జాతీయ చక్కెర సంస్థ ఉంది.

ఈ సంఘం ఇప్పటినుంచి మూడు నెలలలో తన నివేదికను సమర్పించవలసి ఉంది. ఈ సంఘంలో మద్రాస్ ప్యాటన్ కంపెనీ జనరల్ మేనేజర్ శ్రీ ఎస్.ఎస్. లాల్, జాతీయ సహకార అభివృద్ధి సంస్థ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్.మాథ్రి, కాన్పూరులోని జాతీయ సంస్థ డైరెక్టర్ (శ్రీ ఎస్.కె. గుప్తా, శ్రీ రత్నప్పకుండార్ (కొల్హాపూర్), శ్రీ జి.పి. ముఖర్జీ (పూనా) శ్రీ గుప్తా కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

చేనేత పరిశ్రమలో మున్నెన్నడూలేని మాంద్యం

ప్రభుత్వం డబుల్ రిబేటు యివ్వాలని మార్కెటింగ్‌సంస్థ అధ్యక్షుని విజ్ఞప్తి

బొంబాయి, జనవరి 1: చేనేత పరిశ్రమలో మున్నెన్నడూ లేనంత మాంద్యం ఏర్పడిందనీ, అమ్మకం కాకుండా ఎంతో సరుకు మిగిలిపోయి వున్నదనీ, దేశంలోని వివిధ ప్రాంతాలలో 30 లక్షల మగ్గాలు నడుపుతున్న 70లక్షలమంది చేనేతవారు తాలిసంతో పనిలేక, నిరుద్యోగంతో బాధపడుతున్నారనీ, చేనేతవస్త్రాల మార్కెటింగ్ సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎస్. సోపన్ న్యూ అన్నారు.

దేశవ్యాప్తంగా చేనేత పరిశ్రమ ప్రతినిధులతో సమావేశమైనపిదప ఒక పత్రికా ప్రకటనిస్తూ పరిపాటి రాష్ట్రాలలో చేనేత వస్త్రాల అమ్మకం స్తంభించిపోయిన ఫలితంగా ఆ ప్రదేశాలకు వస్త్రాలను అందజేస్తున్న ప్రాంతాలలోని చేనేతవారి పరిస్థితి దుర్భరంగా తయారైనదనీ అయన తెలిపారు. రానున్న మూడునెలల్లోనూ నిల్వపున్న సరుకును అమ్మివేసేందుకు, పది శాతం డబుల్ రిబేటును కేంద్రప్రభుత్వం ప్రకటించాలని ఆయన సూచించారు.

గత జూన్‌నెలలో అంతకుముందు సంవత్సరంలో మార్కెటింగ్‌సంస్థ చేసిన పనిని సమీక్షిస్తూ, 261 లక్షల విలువైన సరుకును సంస్థ అమ్మినదనీ ఇందులో 92.77 లక్షల రూపాయలబారికు ఎగుమతి అయిందనీ ఆయన చెప్పారు. వర్తమాన సంవత్సరంలో కోటిన్నర రూపాయల వస్త్రాలు ఎగుమతిచేసే లక్ష్యాన్ని సాధించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నవి వివరించారు.

రిపబ్లిక్ ఉత్సవాల్లో పొదుపు

న్యూఢిల్లీ, జనవరి 1: పొదుపు చర్యలో భాగంగా ఈ ఏడు రిపబ్లిక్ దినోత్సవం నాడు ప్రభుత్వపు ఖర్చుపై పందుగుండు సామగ్రిని కాల్చటంవంటి అలంకరణలు జరుగవు. దారిని అలంకరించే పోటీకూడా ఉండదు.

ఈ సంవత్సరం కూడు ప్రదర్శనలో 10 వేలమంది రక్షణ దళ సభ్యులు, ఎన్.సి.సి. సభ్యులు, హోం అధికారులు, స్త్రీ, పురుషులు, పిల్లలు, గృహస్థులవారులు, సంగీత వాద్య గాళ్ళు, రక్షణ సంస్థ ఉద్యోగులు, పాల్గొనే సైనికులు పాల్గొంటారు.

ఒక ప్రత్యేక కార్యక్రమంలో పరిణామంతరం పరమ వీరచక్ర పతకాల్ని, అశోకచక్ర మొదటి అరగతి పతకాల్ని రాష్ట్రపతి బహూకరిస్తారు.

ఈ కవాతు గత సంవత్సరం జరిగినంత భారీగానే జరుగుతుంది. ఈ కవాతును ఫీల్డ్ జనరల్ రాజ్‌పాడే నాయకత్వం వహిస్తారు.

—:o:—

వి. పి మీనన్ మృతికి ఆచార్య రంగా సంతాపం

హైదరాబాదు, జనవరి 2: శ్రీ వి. పి. మీనన్ మృతికి స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు ఆచార్య ఎన్. జి. రంగా నేడు సంతాపం తెలుపుతూ, భారతదేశం అత్యంత సేవాపర్యంతం గల ఒక పరిపాలనా దక్షుని కోల్పోయిందన్నారు అయన మరణం స్వతంత్ర ఉద్యమానికి గొప్ప నష్టమని శ్రీ రంగా అన్నారు.

అడయార్‌లోని ఆంధ్ర మహిళా సభ నర్సింగ్‌హోమ్ ఏర్పాటుచేసిన జాతీయ ఆరోగ్యసదస్సుకు కేంద్ర ఆరోగ్యమంత్రి డా. సుశీలా నయ్యర్ డిసెంబర్ 29 వ ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం. మదరాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం, ఆరోగ్యమంత్రి శ్రీమతి జ్యోతివెంకటాచలం, ఆంధ్ర మహిళాసభ అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ (కుడివైపు) ఉన్నదులో చూడవచ్చు

బలంపై పాక్ ఆధారపడటం మానుకొంటేనే శాంతికి నాంది

ప్రధాని శాస్త్రి ప్రకటన

న్యూఢిల్లీ జనవరి 1:

సమస్యల పరిష్కారానికి బలప్రయోగంపై ఆధారపడటాన్ని పాకిస్తాన్ విడనాడితే భారత పాకిస్తాన్ దేశాల సంబంధాలలో కొత్త ప్రకరణం ప్రారంభం కాగలదని ప్రధాని శ్రీ శాస్త్రి ప్రకటించారు.

తాష్కెంట్ చర్చలకు బయలుదేరడానికి ముందు తమకు ఏర్పాటుచేసిన పౌర సన్మాన సభలో శ్రీ శాస్త్రి ప్రసంగిస్తూ తాష్కెంట్‌లో తమకు, శ్రీ అయూబ్‌కు మధ్య జరుగనున్న చర్చలు అతి సున్నితమైనవని పేర్కొన్నారు. ఈ రెండు దేశాలమధ్య సంబంధాలు మెరుగు కావాలని తాము సదా వాంఛిస్తున్నామని, ప్రార్థిస్తున్నామని ఆయన అన్నారు.

తమ కర్తవ్యం సులభతరమైనదికాదని తమకు తెలుసునని ప్రధాని అన్నారు. శ్రీ అయూబ్‌ఖాన్‌కు కూడా ఇబ్బందులు చాలా ఉన్నాయి.

విభజన జరిగి, భారత పాకిస్తాన్ దేశాలకు సరిహద్దులు ఏర్పడి సంప్రాప్తించిన బూబాగంతోనే రెండు దేశాలు సంతృప్తిపడి ఉండటం శ్రేయస్కరమని ప్రధాని అన్నారు.

పాకిస్తాన్ ఏమి చెప్పుకున్నప్పటికీ మొదట దుర్రాక్రమణకు ఒడిగట్టింది వెవరో ప్రపంచానికి తెలుసు. దురాక్రమణకు మొదట ఒడిగట్టింది పాకిస్తానేనని సమితి సైనిక పరిశీలకుడు జనరల్ నిమ్మో భద్రతామండలికి అందజేసిన నివేదికలో పేర్కొన్నారు.

భారతదేశం ఆత్మరక్షణకే చర్యలు తీసుకొనవలసి వచ్చిందని ప్రధాని అన్నారు. పాకిస్తాన్ దురాక్రమణను సమర్థవంతంగా ఎదుర్కొనవలసి రావటమూచేత భారత్ పటిష్టమైన చర్యలు తీసుకొనకతప్పలేదు. భారతదేశం తీసుకున్న చర్యవలన ఈ దేశం బలమైన దేశమనే విషయం ప్రపంచమంతటికీ తెలిసి వచ్చింది. ప్రపంచంలో భారతదేశంపై గౌరవ భావం హెచ్చింది.

మనకు ఇష్టం లేకపోతే లేకపోవచ్చుగాని బలవంతులకే ప్రపంచంలో గౌరవం ఉన్నది.

కాల్పుల విరమణకై సమితి ప్రధాన కార్యదర్శి చేసిన ప్రతిపాదనలు చేసినప్పుడు భారతదేశం వెంటనే అంగీకరించింది. దీనివలన శాంతికి భారతదేశం ఎంత కృషిచేస్తున్నదో తెలుస్తున్నదని ప్రధాని శ్రీ శాస్త్రి అన్నారు.

తాము ఏడు లేక ఎనిమిది రోజులు తాష్కెంట్‌లో ఉండగలమని ప్రధాని అన్నారు.

ఆహారంలో స్వయంపోషకత్వం సాధించుకొనాలని శ్రీ శాస్త్రి చెబుతూ ఆహారధాన్యాల సరఫరా చేసినందుకు అమెరికాకు కృతజ్ఞత తెలియజేశారు.

శ్రీ శాస్త్రికి ఈ సన్మానం రామలీలా మైదానంలో ఏర్పాటుచేయబడింది. ఢిల్లీ మేయరు శ్రీ నూరుద్దీన్ అహ్మద్ అధ్యక్షత్వంలో పౌర సంఘం ఈ సన్మానాన్ని ఏర్పాటు చేసింది.

పాకిస్తాన్‌తో శాంతియుతంగాను, స్నేహంగాను నివసించటమే భారత విధానం. దేశ గౌరవానికి ప్రతిష్టకు భంగకరం గాకుండా వీటికై మార్గాలను అన్వేషించటమే తమ కర్తవ్యమని ప్రధాని శ్రీ శాస్త్రి అన్నారు.

ఏ సమస్యలకైనా బలప్రయోగం పరిష్కార మార్గం కాదనే దృఢచిత్తంతో పాకిస్తాన్ తాష్కెంటు చర్చలకు హాజరైతే అది సమస్యాత్మక వాతావరణాన్నికి నాంది కాగలదని శ్రీ శాస్త్రి అన్నారు.

పాకిస్తాన్ ఒకపాలి నిర్యుద్ధ విధానం అవలంబించాలనే నిర్ణయం స్థిరమైనట్లయితే అది యీ రెండు దేశాల మధ్య సత్సంబంధాలు అభివృద్ధికి ఎంతో దోహదం కాగలదు. ఈ లక్ష్యసాధనకు తాష్కెంటు చర్చలు నాంది అయి, అటుపిమ్మట పరంపరగా చర్చలు జరుగవచ్చునని ప్రధాని అన్నారు.

తమలో తాము సదా ఘర్షణపడుతూ వుండటం భారత పాకిస్తాన్ దేశాలు రెండింటికి మంచిదికాదు. సంబంధాలు క్లిష్టంగా వుండటంవల్ల రెండు దేశాల పురోగతికి భంగం కలుగుతుంది. రెండు దేశాల మధ్య శాంతి నెలకొనాలని అగ్రరాజ్యాలుగూడ కోరుతున్నాయి. ఈ రెండు దేశాల మధ్య సంఘర్షణలే విస్తృతయుద్ధానికి నాంది అయి పెద్దయుద్ధం సంభవించవచ్చు. చైనాకు గల దురుద్దేశ్యాల కారణంగా యిది సంభవించవచ్చు అని శ్రీ శాస్త్రి అన్నారు.

శ్రీ అయూబ్‌ఖాన్ యీ విషయాల్ని సమగ్రంగా ఆలోచించి, యీ పరిస్థితిలో యుమిడిపున్న తీవ్రతను అయన సరిగా అర్థం చేసుకొంటారనే ఆశాభావాన్ని శ్రీ శాస్త్రి వ్యక్తం చేశారు.

తాష్కెంటుచర్చలు జయప్రదం చేయటంలో తమకు, శ్రీ అయూబ్‌కు గురుతర బాధ్యత కలదని ప్రధాని అన్నారు.

—:o:—

తాష్కెంటుప్రజలకు ఢిల్లీ కానుకలు

న్యూఢిల్లీ, జనవరి 1: ప్రధాని శ్రీ శాస్త్రి తాష్కెంట్ వెళ్లేటప్పుడు తాష్కెంటు ప్రజలకు కానుకలుగా ఒక కుర్చీను, 250 రంపపు చదరంగం పెట్టెను కొన్ని ముద్రిత పత్రాలు శుభాకాంక్ష సందేశాలను గొనిపోతారు.

ఢిల్లీ ప్రజల తరఫున నేను న్యూఢిల్లీలో ప్రధానికి వీడుకోలు పలికి అందజేశారు.

శాస్త్రికి విల్సన్ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, జనవరి 1: బ్రిటిష్ ప్రధాని శ్రీ విల్సన్ ప్రధానిమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ తాష్కెంట్ సమావేశంలో సఫలతలు సాధించగలరనే ఆకాంక్షిస్తున్నామన్నారు.

ప్రతిపక్షాలతో ప్రధాని చర్చ

తాష్కెంట్ సమావేశంపై

న్యూఢిల్లీ, జనవరి 1: ప్రధాని మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు పార్లమెంటులోని ప్రతిపక్ష నాయకులతో గంటన్నర పాటుసంప్రదింపులుజరిపారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌తో తాము జరిపే చర్చలలో రావడానికి అవకాశంగల విషయాలను గురించి ప్రతిపక్ష నాయకులకు ప్రధానమంత్రి వివరించినట్లు తెలుస్తోంది. ఉభయ దేశాల మధ్య తిరిగి యుద్ధం జరగకుండా ఉండేందుకు చిత్తశుద్ధితో కృషి జరగగలదని కూడా అయన చెప్పారు.

ప్రధానితో ప్రతిపక్ష నాయకుల చర్చలు అరమరికలు లేకుండా జరిగాయి. శాంతి ముఖ్యమనీ, సంఘర్షణకు సంబంధించిన విషయాలను ఉభయ దేశాలు శాంతియుతంగా పరిష్కరించుకోవడం ముఖ్యమనీ ఈ చర్చలో తెలిపారు.

జెకియాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, రక్షణమంత్రి శ్రీ చవాన్, విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా కూడా యీ సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీయుతులు హిరేన్‌ముఖర్జీ, సురేంద్రనాథ్ ద్వివేదీ, ఎన్. జి. రంగా, మణిరాంబాగ్రీ ఒ. పి. మధుర్య, అతుల్‌బిహారి వాజపాయీ ప్రభృతులు చర్చలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ ఉపనాయకుడు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డికూడ హాజరయ్యారు.

తాష్కెంట్ సమావేశంలో వివిధ సమస్యలకు సంబంధించి సమంజసమైన పరిష్కార మార్గాన్ని కనుగొనేందుకు కృషిజరగగలదనీ, ప్రపంచశాంతి (శేయస్సుదృష్ట్యా, భారత, పాకిస్తాన్ మధ్య సంఘర్షణ మరల జరగరాదనీ కూడా శ్రీ శాస్త్రి చెప్పినట్లు తెలుస్తోంది.

రోడ్డు రవాణా సంస్థ ప్రజాసేవా పరిశ్రమ

శ్రీ వి. బి. రాజు ఉద్ఘాటన

సిబ్బంది ఆసుపత్రి ప్రారంభం

విజయవాడ, జనవరి 1: "రోడ్డు రవాణా సంస్థ ప్రయివేటు బస్సులమీద దాడిచేసి అందరూనే ఆపరేటర్లను నిరుద్యోగులుగా చేస్తున్నది అనే ఆపోహ ప్రజల మనస్సులనుండి తొలగిపోయి అది రోడ్డు రవాణా పరిశ్రమను అభివృద్ధిచేసి, కార్మికుల శ్రేయస్సుకు కృషిచేసి, ప్రయాణికులకు ఎక్కువ సౌకర్యాలు కలుగజేయటానికి ప్రధానంగా ఏర్పడ్డది అని భావం ప్రజలలో కలిగించాలనే నేను కృషి చేస్తున్నాను" అని ఈ పొయంత్రం ఇక్కడ విద్యాధరపురంలోని ఆర్.టి.సి. సిబ్బంది నివాస గృహాలలో ఆసుపత్రికి ప్రారంభోత్సవం చేస్తూ ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ వి.బి. రాజు ఉద్ఘాటించారు. ఈ సభకు శాసనసభ్యులు డా. టి.వి.ఎస్. చలపతిరావు అధ్యక్షత వహించారు. కార్మిక సభతో చేసినదే డెమొక్రాటిక్ పార్టీ అధ్యక్షులు శ్రీ రావెళ్ల వెంకటరామయ్యకూడ పాల్గొన్నారు.

ఆర్.టి.సి. సిబ్బంది సంక్షేమాధికారి శ్రీ రామారావు స్వాగతం పలికారు. వర్క్‌షాపు మేనేజరు శ్రీ రాజగోపాల్ ఆర్.టి.సి. సిబ్బంది క్షేమ నిధికి సమర్పించిన రు. 2000 లకు చెక్కును శ్రీ వి.బి. రాజుకు బహూకరించారు.

ఆర్.టి.సి. పిల్లలకు ఉచిత కార్యదర్శి తమ సంఘం తరఫున రక్షణనిధికి రు. 116 బహుమానంగా పిల్లలకు యూనిఫారం ఇస్తామనీ, పిల్లల కుటుంబాలకూడా ఈ అలవర్తలో సహకారాలు కలిగించాలని కోరారు.

శ్రీ విశ్వనాథం తమ ప్రసంగంలో ఆర్.టి.సి. ప్రయాణికులకు హెచ్చు సౌకర్యాలు కలిగించి ప్రయాణం ఎక్కువ సుఖకరంగా చేయగలిగితే చాలామంది ప్రయివేటు కార్లలో ప్రయాణం చాలించి ఆర్.టి.సి. బస్సులలోనే ప్రయాణం చేయటమేకాకుండా, రేటు కొంచెం హెచ్చినా ప్రజలు అందుకొనేందుకు ప్రజాప్రతినిధులుకూడా ఆర్.టి.సి.కి లాభం రావటంలేదని విమర్శిస్తారు అన్నారు.

నాటిక రచన పోటీలు

తెలుగు రచయితల మహాసభ నిర్ణయం

హైదరాబాద్, జనవరి 2: దేశ రక్షణ ఇతివృత్తంగాగల ఏకాంకిక (ప్రాతపతులు) పోటీ నిర్వహణ జరుపనున్నట్లు తెలుగు రచయితల మహాసభ పాలక వర్గం ప్రకటించింది. ఈ నాటిక ప్రదర్శన సమయం గంటకు మించరాదు. స్త్రీ పాత్ర ఒకటికి మించి వుండకూడదు.

పోటీ దారులు తమ రచనలను 1966 ఫిబ్రవరి ఆఖరులోగా పంపాలి. ఉత్తమ రచనకు రూ 116 లు (నగదు) బహుమతి ఇస్తారు. తెలుగు రచయిత లందరూ ఈ పోటీలో పాల్గొనవచ్చును.

—:o:—

గృహ వాడకాలకు విద్యుత్ సప్లయి కోత

హైదరాబాదు, జనవరి 2: రాష్ట్రంలో గృహ వాడకందారులకు కూడా విద్యుత్ సప్లయిలో నూటికి 30 వంతుల కోత విరకాలం కొనసాగవలసి అవశ్యకమైన రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షులు శ్రీ జె. వి. సదిసింగరావు వెల్లడించారు. సమావేశంలో వక్తలేశారు.

ప్రతి పరిశ్రమదారుడికీ కనీసపు విద్యుత్ 7 యూనిట్లు అమమతిస్తూ, యీ కోత వుంటుంది. అనుమతించిన కోటా కంటే అధికంగా విద్యుచ్ఛక్తిని వినియోగించే వారికి ఒక్కొక్క యూనిట్‌కు రెండింతల చార్జి వసూలు చేస్తారు.

జలవిద్యుచ్ఛక్తి రిజర్వాయర్లలో నీటి పరిస్థితి యింకా హీనమయిందనుచేతనూ, కొన్ని పరిశ్రమలు, కాళీలకు మినహాయింపులు యివ్వటం రాబట్టటంతోనూ విద్యుచ్ఛక్తి పరిశ్రమలో మరికొంతకోత విధించవలసి వచ్చిందని అయన తెలియజేశారు.

వియత్నాం శాంతికై అమెరికా దౌత్యకృషి

బ్రిటిష్ ప్రధాని విల్సన్‌తో గోల్డ్‌బర్గ్ చర్చలు

లండన్, జనవరి 2:

వియత్నాంలో శాంతి సాధనకై వివిధ దేశాల అధినాయకులతో చర్చలు జరిపేందుకై దౌత్య పర్యటన జరుపుతున్న అమెరికా ప్రతినిధి ఆర్థర్ గోల్డ్‌బర్గ్ నిన్న బ్రిటిష్ ప్రధాని విల్సన్‌ను కలుసుకొని సంప్రదింపులు జరిపారు.

వియత్నాంలో పోరాటం విరమింపచేసి, సమాలోచనలు జరిపి వీలుకల్పించటానికై పద్ధ విధాలా యత్నిస్తుందాని అర్థత చెందుతున్నట్లు గోల్డ్‌బర్గ్‌తో చర్చలకు ముందు విల్సన్ నిన్న ప్రకటించారు.

ఇండో—చైనా వ్యవహారాలపై 1954 నాటి జెనీవా మహాసభలో తిరిగి సమావేశపరచాలన్న తమ సూచనపై రష్యాసంతి ఇంకా సమాధానం రాలేదని ఆయన పేర్కొన్నారు. ఫిబ్రవరి మాసారంభంలో సోవియెట్ నాయకులతో చర్చలకై మాస్కో వెళ్లనున్నట్లు ఈ విషయం ప్రస్తావించగలనని కూడా ఆయన పేర్కొన్నారు.

వియత్నాం శాంతి సాధనకై ప్రస్తుతం జరుగుతున్న యత్నాలు ఫలప్రదమయ్యే సూచనలు వ్యక్తమవుతున్నాయని అప్పుడే చెప్పజాలమని సమితిలోని అమెరికా ప్రతినిధివర్గ నాయకుడు గోల్డ్‌బర్గ్ ప్రకటించారు.

శాంతి సాధనకై అమెరికా దౌత్య యత్నాలు ప్రచార ఉద్యమం కాదని ఆయన అన్నారు.

అనివార్యమైన కృషినే తాము జరుపుతున్నామని ఆయన పేర్కొన్నాము.

నిర్బంధానికి గురి అయిన అమెరికా వియత్నాంనుంచి వైదొలగబోదు అని ఆయన స్పష్టీకరించారు.

చర్చలకై ఎక్కడకు వెళ్లటానికైనా అమెరికన్లు సంసిద్ధులేనని ఆయన అన్నారు.

వాటికన్‌లో పోప్‌పాల్‌తోను, పారిస్‌లో అధ్యక్షుడు డిగాల్‌తోను చర్చలు జరిపి, బ్రిటిష్ ప్రధాని విల్సన్‌ను కలుసుకొనే నిమిత్తం గోల్డ్‌బర్గ్ నిన్న ఇక్కడికి వచ్చారు.

వియత్నాంలో శాంతి సాధనకు బ్రిటన్ తోడ్పాటు గురించి గోల్డ్‌బర్గ్‌తో తాను చర్చించనున్నట్లు ప్రధాని విల్సన్ ప్రకటించారు.

జే షరతులూ చర్చలు జరపాలనే అమెరికా ప్రతిపాదనకు ఉత్తర వియత్నాం నిరాకరించిందనే వార్తపై వ్యాఖ్యానిస్తూ, హనోయ్‌కి ఏదైనా సూచించినప్పుడల్లా ఈలాగే జరుగుతూ వస్తున్నదనీ, అంతతా తమ కృషి కొనసాగిస్తామని ఆయన అన్నారు. ముందో, వెనుకో సైనిక పరిష్కారం అసాధ్యమనే అవగాహన కలుగక తప్పదనీ, ఆ పిమ్మట చర్చలకు ప్రతి ఒక్కరూ అంగీకరించగలరనీ ఆయన అన్నారు.

ఆఫ్రికాకు జాన్సన్ ప్రతినిధుల పయనం

అప్రిల్ (టెక్సాస్) :—వియత్నాం లో శాంతికై తమ యత్నాలను విరమించే నిమిత్తం ఆఫ్రికా దేశాలకు, మెక్సికోకు అమెరికా అధ్యక్షుడు జాన్సన్ తమ ప్రత్యేక ప్రతినిధులను పంపనున్నట్లు నే డిక్కడ వెల్లడైనది.

అమెరికా ఆర్థిక వ్యవస్థపై వియత్నాం పోరు ప్రభావం

వాషింగ్టన్, జనవరి 2: 1966లో అమెరికా ఆర్థిక వ్యవస్థలో పరిణత తీవ్రమైన అభివృద్ధి ఉండగలదని, వియత్నాంలో పోరుపై పెరుగుతున్న వ్యయంసూత్రల ఈ పెరుగుదలను అదుపులో యుగలవని అమెరికా వాణిజ్యశాఖామంత్రి శ్రీ జాన్. టికాన్.

శ్రీ శృంగేరిస్వాములతో ముఖ్యమంత్రి సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 2: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వారి పత్నీమణి శ్రీమతి రాఘవమ్మ నిన్న సాయంత్రం శంకరమఠంలో శ్రీ శృంగేరీ స్వాముల వారిని దర్శించారు.

శ్రీశైలంలో స్వాములవారి ఆధ్వర్యాన ప్రారంభమైన ఉద్ధరణ కార్యక్రమం జయప్రదంగా సాగుతుందని, అక్కడ పూర్తి అయిన దేవాలయ ప్రతిష్ట కార్యక్రమము స్వాములవారుసాగించాలని ముఖ్యమంత్రికోరారు. స్వాములవారు అందుకు అంగీకరించారు. స్వాములవారు, వరంగల్, కాళేశ్వరము, తిరుపతి వేములవాడ మొదలగు క్షేత్రములు (దేవాలయములు) దర్శించే కార్యక్రమము ఏర్పాటు చేయుచున్నారు. తెలుగు దేశంలో జరుగుతున్న దేవాలయాల ఉద్ధరణ కార్యక్రమము ముఖ్యమంత్రులకు శ్రద్ధ, భక్తి స్వాముల వారు ప్రకటించారు.

ఈ సందర్భంలో కిషన్‌రావు శ్రీ జి. నాలాయణచెట్టి కూర్మారావు స్వాములవారు ఉన్నారు.

ప్రవేశపు ప్రకటన

1966-67 సంవత్సరములో బొంబాయి, ఢిల్లీ, కాన్పూరు, ఖరగ్‌పూర్, మద్రాసులందునుపబడుఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజి (IITs) కోర్సులందుప

15 మంది సభ్యులతో భద్రతా మండలి

—1966 లో కొత్త రూపం

జనతి కార్యాలయం, జనవరి 1:

1963 లో సర్వప్రతినిధి సభచే ఆమోదింపబడిన సమితి నిబంధనావళిలోని మార్పులప్రకారం, పది హేను మంది సభ్యులు గల నూతన భద్రతామండలి నేడు అధికారం స్వీకరించింది.

మూడేళ్ళ కొకసారి చొప్పున ఉండే నూతన ప్రకారం, ఫ్రాన్స్ ప్రతినిధి శ్రీ లోపెజ్ డెబోక్స్, జనవరి ఒకటిన ఆ మండలి అధ్యక్షుడని స్వీకరిస్తున్నారు.

1963తో ఆమోదించబడిన, నేటి నూతన రూపం పెన్నిధులలో అమలులోకి వచ్చిన సమితి నిబంధనావళి మార్పుల ప్రకారం, భద్రతా మండలి సభ్యత్వం 11 నుంచి పదిహేనుకు పెరిగింది. అర్థిక, సాంఘిక మండలి సభ్యత్వం 18 నుంచి 27 కు పెరిగింది.

సభ్యత్వ విస్తరణ నిబంధనల ప్రకారం, భద్రతా మండలిలో ఎన్నికల ద్వారా పనిచేయవలసిన స్థానాలు పదింటిలోనూ అయిదు ఆఫ్రో ఆసియా రాజ్యాలు (మూడు ఆఫ్రికా రాజ్యాలు, రెండు ఆసియా రాజ్యాలు), రెండు పశ్చిమ యూరోపేతర రాజ్యాలు, ఒకటి తూర్పు యూరోపు రెండు లాటిన్ అమెరికాకు అప్పగిస్తాయి.

నవరణల ప్రకారం మండలికి ఎన్నికలు, ఇటీవలే ముగిసిన సర్వప్రతినిధి సభ నమావేశంలో జరిగాయి. కొత్తమండలిలో అమెరికా, సోవియెట్ రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనాలు శాశ్వత సభ్యులుగా, అర్జెంటీనా, బెల్జియం, జపాన్, జోర్డాన్, మాలి, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, నైజీరియా, ఉగాండా, ఉరుగ్వేలు తాత్కాలిక సభ్యులుగా ఉంటారు.

ఈ దేశాలలో జోర్డాన్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, ఉగాండా, ఉరుగ్వేలు సభ్యత్వాలం 1966 డిసెంబరు 31 తో ముగుస్తుంది.

1963 తో సమితి నిబంధనావళిలో మార్పులు తీసుకురావటంలో భారత్ నాయక పాత్ర నిర్వహించింది. సమితి సభ్యత్వంలో అత్యధికులైనా, మండలిలో తమకు సాధ్యపు ప్రాతినిధ్యం కావాలని ఆఫ్రో ఆసియా రాజ్యాల కోరికను, వివిధ అభ్యంతరాలతో త్రోసివేయటం జరుగుతూ వచ్చింది.

1966 జనవరిలో జోర్డాన్ శాశ్వత సభ్యత్వం కలిగి పొందటానికి భారత్ అభ్యర్థిత్వాన్ని తెలియజేసే ఒక పత్రం ఈ వారం జారీ అయింది.

మండలి సభ్యత్వం విస్తరించబడి, ఆఫ్రో ఏషియా దేశాల సంఖ్య పెరిగినప్పటికీ, ఇది [illegible] సమస్యలు సమన్వయం యత్నా పడుతుందని నమ్మకం.

కొత్త నిబంధనలలో, తీర్మానం ఆమోదింపబడాలంటే, తొమ్మిది ఓట్లు, అనుకూలంగా రావలసి ఉంటుంది. అంటే ప్రక్క సభ్యుల వీటో దాటకుండా జాగ్రత్తలు పెట్టడమే సమస్యలు పరిష్కరించటానికి అమెరికా తొమ్మిది ఓట్లను సంపాదించగలుగుతుంది. ఆ విధంగా ఆమోదించబడిన తీర్మానాన్ని వ్యతిరేకించవలసివస్తే అది రష్యా వంతు అవుతుంది.

—:o:—

కీలర్ సోదరులకు ఖాళీ స్థలాలు

కాన్పూరు నగరపాలక సంఘం ప్రకటన: కీలర్‌ల తిరస్కృతి

కాన్పూరు, జనవరి 1 : స్కాట్లండ్ కీలర్ల (పెవర్ కీలర్, డెంజిగ్ కీలర్లకు, వారు మాతృభూమికి చేసిన సేవలకు గౌరవ సూచకంగా రెండు స్థలాలను ఇవ్వగలమని కాన్పూరు నగరపాలక సంఘం తెలిపింది.

